APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 23 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 82 | పేజీలు : 12 | వెల : 5/-



## 9మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

2 లో..



## పెన్నే కదాని తృణీకరిస్తే గన్నే కూల్చింది

- కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
- ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
- అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని

మిగతా 2వ పేజీలో..



## కాంగ్రెస్ పార్టీ పదవుల పంపకాలు

- తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు
- ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు

మిగతా 2వ పేజీలో..

# సర్పంచ్ సీట్లు ఖరారు

## స్థానిక ఎన్నికల్లో 50శాతమే రిజర్వేషన్లు

- బీసీలకు దక్కనున్నది 23 శాతం స్థానాలే
- పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ
- మూడు దఫాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు
- రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు షురూ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు



దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహ పరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్

మిగతా 2వ పేజీలో..



## 'చిరు'ంజీవి!

- చిరుత దాడిని తిప్పికొట్టిన చిన్నోడు
- ధైర్యంగా రాళ్లు రువ్వి ఎదుర్కొన్న 11 ఏళ్ల బుడతడు

2 లో..

# పార్టీకి చెప్పే లొంగిపోయాం

- ఇప్పుడున్న స్థితిలో ఇక ఉద్యమించలేం
- ఆరోగ్యం కూడా సహకరించడం లేదన్న ఆజాద్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

మేం పార్టీకి చెప్పే లొంగిపోయామని మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు సాంబయ్య అలియాస్ ఆజాద్ తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుందని పేర్కొన్నారు. స్టేట్ కమిటీలో ఉన్న ఇంకా ఇద్దరు అగ్రనేతలు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. తామంతా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని నిర్ణయం తీసుకున్నామని దండకారణ్యం స్పెషల్ జోన్ సభ్యుడు ఎర్రా తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లో ఉద్యమాన్ని నడిపించడం కష్టమని పేర్కొన్నారు. మా ఆరోగ్య పరిస్థితులు కూడా సహకరించడం లేదని చెప్పారు. మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోవడం మంచిదని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు రాష్ట్ర

మిగతా 2వ పేజీలో..

## నేడు భారత్ బంద్

- హిడ్మా ఎన్‌కౌంటర్‌కు వ్యతిరేకంగా నిరసన
- అన్నీ బంద్ పెట్టాలని మావోయిస్టుల పిలుపు
- అప్రమత్తం అయిన పోలీసులు

2 లో..

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

- 5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర
- ప్రభుత్వ తీరును తప్పపట్టిన హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన పక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల



విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి?

మిగతా 2వ పేజీలో..



## దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

- ఆత్మాహుతి బాంబర్ ఉమర్‌కు నిధులు
- డాక్టర్లే నిధులు సమకూర్చారని గుర్తింపు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమవుతున్న కొద్దీ పలు కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు 2023

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీ పేలుళ్ల కేసులో ముమ్మర దర్యాప్తు

శ్రీనగర్‌లో మరొకరి అరెస్ట్

2 లో..

# సత్యసాయి ఆశీస్సులతో అగ్రస్థానానికి భారత్

- సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి
- సాయి సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్




**పుట్టపర్తి- నీలగిరివార్త :**

సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్టు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం

మిగతా 2వ పేజీలో..

## ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

- హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**ఇంఫాల్- నీలగివార్త డెస్క్ :**

ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ్య స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య

మిగతా 2వ పేజీలో..

# సినిమా చూపిస్తున్న రవి!

- పోలీసుల విచారణలో సహకరించని రవి
- విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం
- మూడోరోజు ముగిసిన విచారణ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

సినిమాల పైరసీ కేసులో ఐబొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐబొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ,



సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు

మిగతా 2వ పేజీలో..



## హైదరాబాద్‌లో నకిలీ లేడీ ఖాకీ పట్టివేత

పోలీస్ డ్రెస్‌లో ఏకంగా వివిపి డ్యూటీ

2 లో..

## అన్నపూర్ణ స్టూడియోకు భట్టి

- ఫిల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా
- అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన

**హైదరాబాద్- నీలగిరివార్త :**

2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని



అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ

మిగతా 2వ పేజీలో..

# ఢిల్లీ పేలుళ్ల కేసులో ముమ్మర దర్యాప్తు

## శ్రీనగర్‌లో మరొకరి అరెస్ట్



**శ్రీనగర్- నీలగిరివార్త డెస్క్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ పేలుడు ఘటనలో దర్యాప్తు బృందాల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కేసుకు సంబంధించి శ్రీనగర్ నివాసి ఒకరిని జమ్మూకశ్మీర్ పోలీస్ స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ శనివారంనాడు అరెస్టు చేసింది. బతమలూ ఏరియాకు చెందిన ఇతనిని నియాజ్ భట్‌గా గుర్తించారు. గత అక్టోబర్‌లో నౌగామ్‌లోని బన్‌పోరలో పోలీసులు, భద్రతా సిబ్బందిని బెదిరిస్తూ పోస్టర్లు వెలిసాయి. దీనిపై శ్రీనగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించడంతో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ వెలుగు చూసింది. శ్రీనగర్ సీనియర్ ఎస్పీ డాక్టర్ జీవీ సుందీప్ చక్రవర్తి ఈ విచారణను పర్యవేక్షించి, సీసీటీవీ అనాలసిస్ చేపట్టడంతో మొదటి ముగ్గురి అనుమానితులు పట్టుబడ్డారు. ఆరిఫ్ నసీర్ దర్ అలియాస్ సాహిల్, యాసిర్ ఉల్ అష్రాఫ్, మక్సూద్ అహ్మద్ దర్ అలియా షాహిద్‌లను అరెస్టు చేశారు. వీరిని విచారించిన దర్యాప్తు సంస్థలు ఇర్ఫాన్ అమ్మద్ అనే మరో వ్యక్తిని పట్టుకున్నారు. అతను గతంలో పారామెడిక్‌గా పనిచేసి ఇమామ్‌గా మారాడని, పోస్టర్లు సరఫరా చేయడంతో పాటు డాక్టర్లను రాడికల్స్‌గా మార్చినట్టు గుర్తించారు.

# హైదరాబాద్‌లో నకిలీ లేడీ ఖాకీ పట్టివేత

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్‌లో నకిలీ ఖాకీ వ్యవహారం వెలుగుచూసింది. జీడిమెట్ల పోలీసు పరిధిలో నకిలీ లేడీ కానిస్టేబుల్‌గా వ్యవహరించిన ఉమాభారతి అనే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. కానిస్టేబుల్ పోస్టుకి సెలెక్ట్ కాలేకపోయినా, తాను పోలీసు సిబ్బందిలోనే పనిచేస్తున్నట్లు చాటుకునేలా ఖాకీ డ్రెస్ కొనుగోలు చేసి, పలు వీఐపీ కార్యక్రమాలకు బందోబస్తు డ్యూటీలు చేసిన విషయం బయటపడింది. తెలంగాణ పోలీసు కానిస్టేబుల్ అర్హత పరీక్షలకు ప్రిపేర్ అవుతూ, పోలీసులలో పనిచేయాలనే కోరికతో ఉమాభారతి ముందుగా డ్రెస్ కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# చిరుత దాడిని తిప్పికొట్టిన చిన్నోడు

## ధైర్యంగా రాళ్లు రువ్వి ఎదుర్కొన్న 11 ఏళ్ల బుడతడు

**ముంబై- నీలగిరివార్త డెస్క్ :** మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలోని కాంచడ్ ప్రాంతంలో పదకొండేళ్ల కువారా అనే బాలుడు పాఠశాల నుంచి తిరిగి వస్తుండగా వెనుక నుంచి చిరుతపులి దాడి చేసింది. తాను వేసుకున్న బ్యాగ్‌పై చిరుత పంజా విసిరిన వెంటనే అప్రమత్తమైన బాలుడు గట్టిగా కేకలు వేస్తూ.. తన స్నేహితుడితో కలిసి ఆ చిరుతపై ఎదురు దాడి చేయడం ప్రారంభించారు. ఆ చిన్నారి రాళ్లను చిరుతపులిపై విసరడం, అలాగే ఆ చిన్నారి తోటి స్నేహితులు కేకలు విని దగ్గర్లోని ప్రజలు కర్రలు, రాళ్లతో పరిగెత్తి రావడం చూసిన చిరుత వెంటనే అడవిలోకి పారిపోయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుత దాడి చేసినప్పుడు కూడా భయపడకుండా ధైర్యం, సమయస్ఫూర్తితో దానిని తరిమికొట్టిన కువారాను అధికారులు అభినందించారు.

# 9మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా ఎం రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇదిలా ఉండగా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధికారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎంబీఏ ఫలితాలు విడుదల

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

# నేడు భారత్ బంద్

- హిడ్మా ఎన్‌కౌంటర్‌కు వ్యతిరేకంగా నిరసన
- అన్నీ బంద్ పెట్టాలని మావోయిస్టుల పిలుపు
- అప్రమత్తం అయిన పోలీసులు

**విజయవాడ- నీలగిరివార్త :** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాడ్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌కి నిరసనగా ఆదివారం దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిస్తూ పార్టీ ప్రతినిధి అభయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన రాసిన లేఖలో.. నిరాయుధులైన హిడ్మా, అతడి భార్య రాజే సహా ఆరుగురు మావోయిస్టులను ఏపీ పోలీసులు విజయవాడలో అదుపులోకి తీసుకుని ఆ తరువాత మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో కాల్చి చంపి, దానిని ఎన్‌కౌంటర్‌గా చెప్పుకున్నారని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా చికిత్స కోసం విజయవాడకు వచ్చారని, విప్లవ ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఎస్ఐబీ పోలీసులు అతన్ని పట్టుకుని.. 15న అరెస్ట్ చేసి, 18వ తేదీన హిడ్మాను బూటకపు ఎన్ కౌంటర్ చేశారని మావోయిస్ట్ పార్టీ ప్రతినిధి అభయ్ ఆరోపించారు. అలాగే, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆదివాసీ సంఘం సీనియర్ నాయకుడు మనీష్ కుంజా కూడా ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండించారు. తాడిమెట్ల, జీరంఘాట్ ఘటనల్లో మాడ్వి హిడ్మా ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఆంధ్రాకు చెందిన కొంత మంది పార్టీకి చెందిన నాయకులే హిడ్మా కదలికలపై పోలీసులకు సమాచారం ఇచ్చారు.. ఈ ఎన్‌కౌంటర్‌లో దేవ్‌జీ పాత్ర ఉందని తెలుస్తుందని చెప్పుకొచ్చారు. కాగా, ఈ ఎన్ కౌంటర్ ని వ్యతిరేకిస్తూ మావోయిస్టులు పెద్ద ఎత్తున నిరసనకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే భారత్ బంద్‌కి పిలుపునివ్వడంతో.. భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పలుచోట్ల పోలీసు బందోబస్తు కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ఏరియాలో పోలీసులు అలర్ట్ అయ్యారు. ప్రజా ప్రతినిధులు ఏజెన్సీ ప్రాంతాలను విడిచి మైదాన ప్రాంతాలకు వెళ్లాలని పోలీసులు సూచనలు చేశారు.



# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

మొదటిపేజీ తరువాయి..

అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు. ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకం అని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు.

# సర్పంచ్ సీట్లు ఖరారు

మొదటిపేజీ తరువాయి..

కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

# పార్టీకి చెప్పే లొంగిపోయాం

మొదటిపేజీ తరువాయి..

కమిటీ సభ్యులు కొయ్యాల సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్, సోమ్దా అలియాస్ ఎర్రా ఉన్నట్లు డీజీపీ తెలిపారు. మిగతా 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 25 మంది మహిళలే ఉన్నట్లు తెలుస్తోంది. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, 9 మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు నగదుతోపాటు మరికొన్ని వెసులుబాట్లు కూడా కల్పిస్తామని చెప్పారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాసి నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని డీజీపీ తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులు అందరిపైనా కలిపి మొత్తం 1.41 కోట్ల రివార్డు ఉందని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని వారికే అప్పగిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తామని తెలిపారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు ఉన్నారని.. వారు కూడా తొందరగా లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి..

భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారని అన్నారు.

# దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

నుంచి కుట్రలు పన్నుతున్నట్టు సమాచారం ఇప్పటికే వెలుగులోకి రాగా, ఢిల్లీ పేలుడు కేసులో నిందితులుగా ఉన్న డాక్టర్లే స్వయంగా సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్‌కు నిధులు సమకూర్చినట్టు తాజాగా వెలుగుచూసింది. కేసులో నిందితులైన డాక్టర్లంతా కలిసి రూ.26 లక్షలు సమకూర్చినట్టు తెలుస్తోంది. డాక్టర్ ముజమ్మిల్ రూ.5 లక్షలు, డాక్టర్ అదిల్ అహ్మద్ రాథర్ రూ.8 లక్షలు, డాక్టర్ ముఫర్ అహ్మత్ రాథర్ రూ.6 లక్షలు, డాక్టర్ ఉమర్ రూ.2 లక్షలు, డాక్టర్ షహీన్ సాహిద్ రూ.5 లక్షలు కంటిబ్యూట్ చేసినట్టు చెబుతున్నారు. పోగుచేసిన మొత్తం సొమ్మును పేలుడు సామగ్రిని సమకూర్చేందుకు డాక్టర్ ఉమర్‌కు వీరు అందజేశారని దర్యాప్తు అధికారుల సమాచారం. అమ్మోనియం నైట్రేట్, యూరియా, ఇతర కీలక సామగ్రిని డాక్టర్ ముజమ్మిల్ సేకరించాడు. రూ.3 లక్షలతో ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాదాలోని రెండు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఆ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాలుగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ మార్చాడు. పేలుడుకు అవసరమైన రసాయనాలు, రిమోట్లు, అవసరమైన పరికరాలను సమకూర్చే బాధ్యత డాక్టర్ ఉమర్ తీసుకున్నాడు. మరోవైపు, అల్-ఫయిదా యూనివర్శిటీ వ్యవహారంపై విస్తృతంగా జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో ల్యాబ్ నుంచి స్టూడెంట్ ప్రాజెక్టుల పేరుతో పలు కెమికల్స్, గ్లాస్‌వేర్ చోరీ అయినట్టు తెలుస్తోంది. అమ్మోనియం నైట్రేట్, టెస్టింగ్ కిట్లు మాయమైనట్టు గుర్తించారు. నిందితులు చిన్న చిన్న మొత్తాల్లో వీటిని బ్యాగులు, వాహనాల్లో యూనివర్శిటీ నుంచి తరలించినట్టు గుర్తించారు.

# ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

మొదటిపేజీ తరువాయి..

ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఉదహరించారు. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించడు. కానీ ఇండియాలో వారి సూర్యుడు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తలవంచలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండవచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన గళం ఎన్నడూ మూగవోలేదు' అని మోహన్ భాగవత్ వివరించారు.

# సత్యసాయి ఆశీస్సులతో అగ్రస్థానానికి భారత్

మొదటిపేజీ తరువాయి..

నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుదైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

# అన్నపూర్ణ స్టూడియోకు భట్టి

మొదటిపేజీ తరువాయి..

స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థగొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానన్నారు.



# సినిమా చూపిస్తున్న రవి!

మొదటిపేజీ తరువాయి..

రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు. ప్రతీరోజూ 20 రోజులకు ఒక్కో దేశానికి రవి వెళ్లాడని.. దీనిపై ప్రశ్నిస్తే తనకు విదేశీ పర్యటనలంటే ఇష్టమని.. రవి చెప్పినట్లు తెలియవచ్చింది. రవి పర్యటించిన దేశాల్లో పైరసీ లింకుల కూపీ లాగుతున్నారు.



# కాంగ్రెస్ పార్టీ పదవుల పంపకాలు

మొదటిపేజీ తరువాయి..

నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ – డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ – ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం –దేవి ప్రసన్న, భువనగిరి – బీర్ల ఐలయ్య, గద్వాల – రాజీవ్ రెడ్డి, హన్మకొండ – ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ – సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల – నందయ్య, జనగాం – ధన్వంతి, జయశంకర్ – భూపాల పల్లి కరుణాకర్,కామారెడ్డి – మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
23.11.2025

# పిల్లల ఆరోగ్యం కాపాడేందుకు త్వరిత చర్యలు తీసుకోవాలి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

మా సంస్థ గత 15 సంవత్సరాలుగా స్త్రీలు, బాలబాలికల సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం మేము "శేరానర్ది అమ్మవోడి" పేరుతో 32 మంది అనాథ %ఒ% సెమీ అనాథ బాలికలకు ఉచిత హాస్టల్ను నడుపుతున్నాము. అలాగే 2023 నుండి "శారదా విద్యానికేతన్" పాఠశాలలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికుల పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నాము.కానీ ఈ రోజు మా సంస్థ, మా పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు:మంచినీటి కనెక్షన్ లేదుమా విద్యా సంస్థకు ఇప్పటి వరకు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సీవరేజ్ బోర్డు) నీటి కనెక్షన్ మంజూరు చేయలేదు.ఎన్నో సార్లు దరఖాస్తులు, వినతులు చేసినా ఎటువంటి స్పందన లేదు.పరిసరాల్లో తీవ్ర కలుషితం పారిశుద్ధ్యం లేదుజవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ వారు మా ప్రాంతంలో కనీస పారిశుద్ధ్య కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదు. బయటి పరిసరాల నుండి వచ్చే కలుషిత వాతావరణం వల్ల మా హాస్టల్, పాఠశాలలోని పిల్లలు తరచూ అనారోగ్యాల బారిన పడుతున్నారు. చర్మవ్యాధులు, జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి.మా సంస్థలో ఉన్న 32 మంది అనాథ బాలికలు, వలస కార్మికుల పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉన్నాయి.



# ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మహిళకు 10వేల ఆర్థిక సహాయం అందించిన

### కె హెచ్ ఆర్ సేవ సమితి నాయకులు పల్లి నరేష్ కుమార్ రెడ్డి

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

స్థానిక మల్లారెడ్డి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మహిళకు 10వేల ఆర్థిక సహాయం ను కె హెచ్ ఆర్ సేవ సమితి నాయకులు పల్లి నరేష్ కుమార్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దునోళ్ల సంజీవరెడ్డి తో కలిసి అందజేశారు. 125 డివిజన్ గాజులరామారం పీపీ నగర్ లో నివాసం ఉంటున్న చామకూర అశోక్ రెడ్డి భార్య సుజాత గత మూడు రోజుల నుండీ సూరారం లోని మల్లారెడ్డి హాస్పిటల్ లో అనారోగ్య సమస్య తో చేర్పినారు. ఆమెకు బాడీలో రక్తం తక్కువ కావడం తో ఐ సి యు లో సీరియస్ ఉండడం వల్ల కె హెచ్ ఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో పల్లి నరేష్ కుమార్ రెడ్డి 10000 రూపాయలు ఇండస్కోప్ గురించి మరియు వైద్య ఖర్చుల నిమిత్తము టాబ్లెట్ల ఖర్చు గురించి తను ఇవ్వడం జరిగిందన్నారు.



# నియోజవర్గం అభివృద్ధే తన లక్ష్యం -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

ఎల్బీనగర్ నియోజక వర్గం అభివృద్ధే తన లక్ష్యమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారంమన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేస్-3 లో నూతనంగా నిర్మించిన సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నది తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత, కె.కె.ఎల్.గౌడ్,ఆనంద్ యాదవ్, అనిల్ కుమార్, చంద్రారెడ్డి, కుమార్,బాలరాజు గౌడ్,సురేష్ మరియు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,భారస పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సూర్యదేవర రంజిత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లయన్ సూర్యదేవర రంజిత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయికొవ్వూరు పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ మదిపట్ల శివరామకృష్ణ , మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సురపనేని చిన్ని తదితరులు పాల్గొని రంజిత్ కు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు . అనంతరం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాయకులతో కలిసి వెళ్లి భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ అర్జిల్లి రామకృష్ణ కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బేతిన కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు గంట కృష్ణ ఊనగట్ల సొసైటీ అధ్యక్షులు బొల్లిన నాగేంద్ర నారాయణ లయన్స్ క్లబ్ పెనమక జయరాజు అధ్యక్షుడు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లా నాగరాజు కొవ్వూరు మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిరిబొమ్మల నరేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# విద్యను అందించడంలో మా కాంగ్రెస్ పార్టీ లక్ష్యం బట్టి విక్రమార్క

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**నీలగిరి వార్త వైరాటి...**

వైరా నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల తో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేషనల్ మోడల్ స్కూల్ ,వైరా నియోజకవర్గంలో రూ. 21 కోట్ల వ్యయంతో నిర్మించబోయే 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి వర్చువల్ శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**

జిల్లా కలెక్టర్, వివిధ గురుకుల పాఠశాలలు, కళాశాలలు నుండి విద్యార్థులు విద్యార్థినిలు,విద్యార్థుల తల్లిదం డ్రులు కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు.

**భట్టి కామెంట్స్..**

వైరా లో తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయటం మంచి పరిణామం. తెలంగాణా వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 200% చార్జీలు పెంచింది మా ప్రభుత్వం.ఐదుగు బలహీన వర్గాల కు ఉన్నత విద్య ద్వారానే వారు ఉన్నత స్థానానికి చేరుతారు.గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ డ్వాక్రా మహిళలను మోసం చేసింది.మా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.రాష్ట్రంలో 590 కోట్లు వేచ్చించి నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యాన్ని అందించిన ఘనత మా ప్రభుత్వానిదే.రాష్ట్రం లో ఉన్న మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది మేమే ఈ నియోజకవర్గం నేను పుట్టిన ఈ నేల కోసం తప్ప నిరంతరం అభివృద్ధి చేస్తా, ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చేశాను ఇప్పుడు రెండు ఫోర్స్ పూర్తి అయినాయి గతంలో వైరా రిజర్వాయర్ రైతు లకోసం నీటిని వదిలే విషయం లో జైలుకి కూడా వెళ్ళినాను.ఈ ప్రభుత్వం రైతులకి అంకితం. దోపిడీ దారులకి దొంగలకు కాదు.ప్రపంచం తో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా తీసుకొని పోతాంవైరాలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన భట్టి విక్రమార్క









వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గం వ్యాప్తంగా 1456 డ్వాక్రా సంఘాలు కు153 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ చెక్కు అందించిన భట్టి ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక తదితరులు పాల్గొన్నారు

# నవజ్యోతి" హైస్కూల్లో ఘనంగా ఆలూమ్ని మీట్ 1989 - 2015 కార్యక్రమం

### కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 128 - చింతల్ డివిజన్ ఐడిపిఎల్ చౌరస్తాలోని నవజ్యోతి హై స్కూల్ నందు పూర్వ విద్యార్థుల (1985- 2015) సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన ఆలుమ్ని మీట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను, వారికి ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... పాఠ శాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం మన్నారు. పూర్వ విద్యార్థులు వారి, వారి రంగాలలో గల విషయ పరిజ్ఞానాన్ని మార్పిడి ద్వారా ఇతరులతో పంచుకొని అభివృద్ధి చెందినప్పుడే చదువు చెప్పిన పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచి పేరు గండించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఇంది రా మ లిరెడ్డి, పాఠశాల వ్యవస్థాపకులు రవీందర్ రెడ్డి బొమ్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆది త్య కృష్ణారెడ్డి మలిరెడ్డి, ప్రిన్సిపాల్ రూ పాంజలి బొమ్మ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ రామిరెడ్డి, శ్రేయోభిలాషి శాస్త్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు జల్లా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బంటి, బాలు నేత, ఇర్ఫాన్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# పాత రిజర్వేషన్లతో,పార్టీ పర రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు జరిపిస్తే

### ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన వేడుకలను అడ్డుకుంటాం!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వ జీవో, ఎన్నికల షెడ్యూల్,ఎన్నికల నోటిఫికేషన్ జారీ ప్రయత్నాలను విర మించుకోవాలి కేంద్రం నుండి 3 వేల కోట్లు వస్తాయ నుకుంటే,2 కోట్ల మందికి పైగా బీసీ సమాజం ఎదురు చూస్తున్న రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తారా? పోతారు నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పంచాయతీ ఎన్నికలను పాత రిజర్వేషన్లతో, పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు,బీసీ జేఏసీ సంఘాలు,సామాజిక వేత్తలు,వివిధ రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికి,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండ యధా విధిగా ఎన్నికలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తుండడంతో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేము లవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య బీసీ నేతల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని వాగ్దానం చేసి ,పదే, పదే పలుమార్లు గుర్తు చేయడం జరిగిందని,ఇప్పుడు కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులను కేంద్రం ఆమోదించడం లేదని,కోర్టులు అంగీకరించడం లేదని కుంటి సాకులు చూపిస్తూ,సర్కార్ ఎన్నికలు నిర్వహించకుంటే కేంద్రం నుండి రావాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధులు సుమారు 3 వేల కోట్లు ఆగిపోని ,కోర్టులు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తున్నం దున ఎన్నికలను పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు నిర్ణయించామని ప్రభుత్వం తెలపడాన్ని నరేందర్ తీవ్రంగా తప్పుపట్టారు. స్థానిక ఎన్నికలు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లతో నే జరుపాలని బీసీ సంఘాలు పదే, పదే డిమాండ్ చేస్తున్నప్పటికీ,బీసీ సంఘాల డిమాండును అంగీకరిస్తూనే, పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు నిర్ణయం తీసుకొని పాత రిజర్వేషన్లతో,పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు జరుపు ప్రజాపాలన వేడుకలను అడ్డుకోవడం తప్పదని నరేందర్ అన్నారు సమావేశంలో చింతలకోటి రామస్వామి గౌడ్, కనపర్తి సుధాకర్,ఊయ్యాల బూమయ్య గౌడ్, కోరుదాల తిరుపతి,బుర్ర దశగౌడ్, కుంభం రవి,కత్తోజు ప్రభాకర్,బుర్ర లక్ష్మి రాజం,ఓన్నారపు దేవయ్య, ముద్రకోల గణేష్,మయాన రాజేష్,ఉడుతాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించండి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్ష దారులకు డబ్బు సమయం ఆదావుతుందని 9 అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ అన్నారు.డిసెంబర్ 13 తారీఖున జరిగే జాతీయ లోక్ అదాలత్ నిమిత్తము కొవ్వూరు 9 వ అదనపు జిల్లా కోర్ట్ హాల్ లో చైర్పర్సన్ మరియు 9 వ అదనపు జిల్లా జడ్జి ఎం. అనురాధ శనివారం కొవ్వూరు డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో 9వ అదనపు జిల్లా జడ్జి పోలీస్ శాఖ నుండి సమాచారం తెలుసు కొన్నరు. ఏ ఏ పోలీస్ స్టేషన్ లలో ఎన్ని కేసులు పెండింగ్ లో వున్నాయి. ఎన్ని కేసులు రాజీ కి గుర్తించారు. ఎన్ని కేసులు రాజీ అవుతాయిఅని అడిగారు. రాజీ పడ దగిన కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసి కోర్ట్ కు సహకరించాలని ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేయాలని ఆమె అన్నారు. రాజీ మార్గమే రాజమార్గం అని ఆమె అన్నారు. ఈ సమావేశం లో సీనియర్ సివిల్ జడ్జి జి. వి. ఎల్. సరస్వతి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి. సాయి కృష్ణ, 2 క్లాస్ మేజిస్ట్రేట్ కే. నాగ లక్ష్మి, డీఎస్పీ దేవకుమార్ కొవ్వూరు టౌన్ రూరల్ సిఐ. ఎస్. ఐ లు ఏక్సైజ్ సిఐ లు లు ఎస్. ఐ లు కోర్ట్ కానిస్టేబుల్స్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# వైష్ణవి టెక్నా పాఠశాలలో లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నీలగిరి ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నా పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు




ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయి బాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత శారీరకంగా దృఢంత్వంతో పాటు క్రీడల్లో రాణించాలి

**యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అలుపెరగకుండా సాధన వైపు దూసుకు వెళ్లాలాలి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**నీలగిరి వార్త నవంబర్ 22 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లాలోని యువత తమలో దాగి ఉన్న కలను ప్రదర్శించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందెందుకు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను సద్వినియోగం చేసు కోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.శనివారం యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం స్థానిక బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాబి పాల్గొన్నరు. జనవరి 12న జరిగే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతంలో యువతకలను వెలుగు లోకి తీసి ఉత్తమంగా రాణించిన కళాకారులను రాష్ట్ర జాతీయ స్థాయిలో పంపించేందుకు నిర్వహిస్తున్న యువజన ఉత్సవ ఫోక్ డాన్స్ చిత్రలేఖనం, పాటలు, వక్తవ ఉపన్యాస పోటీలు తనితర 7 రంగాల్లో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అలుపెరగకుండా సాధన వైపు దూసుకు వెళ్లాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఉండే ఇండో స్టేడియన్ని యువత సద్వినియోగం చేసుకో



వాలని శారీరకంగా దృఢంత్వంతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాబి,వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గన్నీ, వనపర్తి జిల్లా క్రీడా శాఖ అధికారి సుధీర్ రెడ్డి,ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య,డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య,వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి,వనపర్తి స్థానిక తాసిల్దార్ రమేష్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# "తాడువాయి సొసైటీ మాజీ చైర్మన్ డివైఎఫ్ఐ కోదాడ డివిజన్ మాజీ అధ్యక్షులు కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి 18వ వర్ధంతి వేడుకలు"

**"పేద ప్రజలసమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి"డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 22**

మునగాల:కోదాడ మాజీ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తాడువాయి, సొసైటీ చైర్మన్, గా మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి గారి 18వ వర్ధంతి నడిగూడెం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ బొంత శ్రీనివాస్ రెడ్డి మునగాల ప్రాంతంలో పేద ప్రజల కోసం, దళితుల కోసం, యువతీ యువకుల వారి సమస్యలపై పోరాడుతూ నిబద్ధతగల కమ్యూనిస్టుగా నిస్వార్థంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ కిరాయి హంతకులు 2007 వ సంవత్సరం నవంబర్ 22వ తేదీన ఆకుపాముల పాల కేంద్రం వద్ద దారి కాచి అతికిరాతకంగా హత్య చేశారు. అయినప్పటికీ నాటి నుండి నేటి వరకు నరసింహులగూడెం, మునగాల, కోదాడ ప్రాంతంలో ఆయన ఆశయ సాధనలో యువత ముందుకెళుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన



నిలబడ్డారు. రాబోయే రోజుల్లో యువత కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుతామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, నాయకులు కాసాని రాంబాబు, గోలి సతీష్ , బ్రహ్మయ్య, బాబు, నాగేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నగర్ లో దొంగతనం చేసిన దొంగను పట్టుకున్న పోలీసులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో ఈనెల 11వ తేదీన అయ్యప్ప నగర్ లో పట్టపగలే సంచలనం సృష్టించిన దొంగతనం చేసిన నిందితుని దేవరకొండ పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసు విషయమై దేవరకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో ఈ నెల 11వ తేదీన అయ్యప్ప నగర్ లోని శరావత్ జబ్బర్ ఇంట్లో పట్టపగలు తాళం పగలగొట్టి సుమారు 8 లక్షల రూపాయలు పోయినట్లు బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణలో భాగంగా దేవరకొండ ఏఎస్పి మౌనిక ఆధ్వర్యంలో టీమ్ గా ఏర్పడి ఎస్సైలు నారాయణరెడ్డి,బి. రాజు లు నిందితుడు పగిళ్ల శివ ను ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన పగిళ్ల శివ 2016 సంవత్సరం నుండి తాళం వేసి ఇళ్లలో దొంగతనాలు చేయడంలో సిద్ధహస్తుడిగా ఉంటూ 14 సంవత్సరాల వయసు నుండే దొంగతనాలు చేయడం ప్రారంభించారని అదేవిధంగా ఎన్నోసార్లు జైలుకు వెళ్లి రావడం జరిగిందని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా ఇతను పై సుమారుగా 11 పైచిలుక దొంగతనం కేసులు ఉన్నాయని పోలీసు వారు తెలిపారు. నిందితుడు శివ పదవ తరగతి చదువుకుని అనంతరం చదువు మానేసి చెడు వ్యసనాలకు బానిసై దాంతోపాటు జూదం బెట్టింగ్ చేసేవాడని వాటికోసం చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ అతని వ్యసనాలు నెరవేర్చుకోవడానికి తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. ఇలా తాళం వేసిన ఇండ్లలో రాత్రి పూట గాని పగటిపూట గాని రెక్కీ నిర్వహించి ఎంతో చాకచక్యంగా దొంగతనాలు చేస్తూ ఉండేవాడని అలాంటి క్రమంలోనే




దేవరకొండ పట్టణంలో ఈ నెల 11వ తేదీన తాళం వేసిన ఇంట్లో జన సంచారం లేని నివాసం వద్ద రెక్కీ నిర్వహించి దొంగతనం చేశారని దొంగతనం చేసిన సొమ్ముతో హైదరాబాదులోని కర్మన్ ఘట్ లో క్రాంతి నగర్ లో అద్దె ఇంట్లో సజ్జా పై నగదును దాసి అందులో కొంత నగదుతో కంప్యూటర్ కొనుగోలు చేసి కొంత డబ్బును అవసరాల నిమిత్తం ఖర్చు చేశారని పోలీసు వారు తెలిపారు. అంతేకాకుండా ఈ నెల 22వ తేదీన మళ్లీ తాళం వేసిన ఇంట్లో రెక్కి నిర్వహిస్తూ ఉండగా పోలీసులు శాఖ చక్రంతో నిందితుని పట్టుకున్నట్లు తెలియజేశారు. పట్టుకున్న నిందితుని వద్ద 3,68,000 నగదు తో పాటు ఒక మానియేటర్ సిపియు ఐదు గ్రాముల బంగారం 50వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వారు తెలిపారు. ఈ కేసులో ఎంతో చాకచక్యంగా చేదించిన పోలీస్ సిబ్బంది కే.సతీష్, బి.అంజయ్య,వి. సింహాద్రి, రైటర్ ఎస్.కె చాంద్ పాషా, హరిబాబు యాదయ్య చంద్రమౌళి లను సీఐ వెంకటరెడ్డి అభినందించారు.

# స్పార్క్ కుంగ్ ఫు అకాడమీలో దేహాదారుఢ్య పరీక్షలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్లలో శనివారం రోజున స్థానిక సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ వెంకంపేట నందు స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ సిరిసిల్ల మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందమందికి దేహాదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మాస్టర్ శ్రీ రాజేశం గోదావరిఖని విచ్చేయడం జరిగింది. అలాగే ట్రెజరర్ మాస్టర్ సయ్యద్ యాకూబ్ వరంగల్ విచ్చేసారు మాస్టర్ రాములు, కదీర్,సాజిద్ రావడం జరిగింది ఇట్టి దేహాదారుఢ్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా మాస్టర్ రాజేశం వ్యవహరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని మాస్టర్ రాజేశం జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించడం జరిగింది. ఇట్టి దేహాదారుఢ్య పరీక్షలు ఎల్లో బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు నిర్వహించడం జరిగింది.కుంగ్ ఫు విద్యార్థిని విద్యార్థులు చేసిన విన్యాసాలు కటాస్, హ్యాండ్ మూమెంట్స్ నాంచాక్ డబల్ నాంచాక్ స్టిక్ మరియు స్వార్డ్, టోన్ఫా ఫిట్ లు చాలా అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. వివిధ రకాల బెల్టులు పొందిన వారి వివరాలు. బ్లాక్ బెల్ట్ విభాగం జోర్రిగల వేణు, గజ్జెల శ్వేదిక, లింగం శ్లోక, కంచర్ల శ్రీనిక, కొండ శ్రీరామ్ లు బ్లాక్ బెల్ట్ సాధించారు అలాగె బ్రౌన్ బెల్ట్ విభాగంలో కోడం చైతన్య గౌతమ్ఆనంద్ జావ్వాజీ అబిమన్యు అజయ సాయి, జయసాయి గౌరవ్, యుతిక శ్రీతిక్,ఎల్లే ప్రణవి, అస్లాం, కౌశిక్ లు సాధించారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి - సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ ప్రతినిధి: నవంబర్ 22**

సీడీపీఓ మిర్యాలగూడ(యూ) ప్రాజెక్ట్ పరిధిలో " చిల్లాపురం సెక్టార్ పరిధిలోని లావుడి తండాఅంగన్వాడీ కేంద్రంలో , డే ప్రోగ్రామ్ లో పాల్గొనడం జరిగింది. శనివారం కార్యక్రమం లో భాగంగా సీడీపీఓ మమత ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌లి గురించి, అంగన్వాడి కేంద్రంలోని పిల్లల కు ఆట పాట కథ లు చెప్తూ పిల్లల మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధమైన బోధన గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా పిల్లలు తయారుచేసిన డ్రాయింగ్ బుక్స్ ను ప్రదర్శించి అంగన్వాడీ కేంద్రంలో 4 కార్నర్స్ గురించి మరియు పిల్లల లోపపోషణ లోపం కు గురైన వారిని గుర్తించి వారి పోషణ కొరకు బాలామృతం ప్లస్ ను పంపిణీ చేయడం జరుగుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం యొక్క లబ్ధిదారులు, తల్లిదండ్రులు మరియు సంరక్షకులతో.. పోషకాహార గురించి వివరించడం జరిగింది.కావునా తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే వివిధ రకాల ప్రీ స్కూల్ కార్యక్రమాలను,సౌకర్యాలను గుర్తించి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం అనేది నిత్య జీవితంలో తగ్గించాలని, అదేవిధంగా పిల్లలకు జంక్ ఫుడ్,కూల్ డ్రింక్స్ కూడా ఇవ్వకూడదని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ ఆర్ వాణి, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ మంగతి, పార్వతి, రామాలక్ష్మి, ఆయాలు, కిశోర బాలికలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

కవిత 1.సెక్టార్ సూపర్వైజర్ : ఆర్.వాణి.2. బ్లాక్ కో ఆర్డినేటర్ :కవిత3.అంగన్వాడీ టీచర్ : మంగతి, పార్వతి, రామలక్ష్మి,4.అంగన్వాడీ ఆయా: సోమ్లి కిషోరబలికలు లబ్ధిదారులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లా ఆబ్కారీశాఖ అధికారుల సంఘం నూతన కార్యవర్గం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆబ్కారీ శాఖ అధికారుల సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ప్రొహిబిషన్? అండ్? ఎక్సైజ్ శాఖ డీటీఎఫ్? విలాస్?కుమార్? ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

**కార్యవర్గం:.**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆర్మూర్ ఎస్?హెచ్?వో అంజిత్ రావు, ప్రధాన కార్యదర్శిగా కామారెడ్డికి చెందిన ఎస్?హెచ్?వో విక్రమ్ కుమార్ ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా నిజామాబాద్ ఎస్?హెచ్?వో ఏ.గంగాధర్, ఉపాధ్యక్షుడిగా బోధన్ ఎస్?హెచ్?వో భాస్కర్? రావు, కార్యదర్శిగా ఆర్మూర్ ఎస్?హెచ్?వో ప్రమోద్ చైతన్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నిజామాబాద్?కు చెందిన ఎస్?హెచ్?వో మల్లేష్, జయంతి సెక్రెటరీగా వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా దిలీప్ (బాన్సువాడ), మధుసూదన్?రావు (దోమకొండ), తేజస్విని (బాన్సువాడ), శరత్ (కామారెడ్డి)లను ఎన్నుకున్నారు.



# ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల పైడిమెట్ట బేసిక్ ప్రాథమిక పాఠశాల లో శనివారం సాయంత్రం ఏపీటీఎఫ్ తాళ్లపూడి మండల శాఖ జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసినట్లు ఎలక్షన్ అధికారిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు. కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు దుర్గారావు తెలిపారు. నూతన కార్యవర్గం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యలపై మరింతగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులచే ప్రమాణం చేయించారు. కమిటీ సభ్యులు రెండు సంవత్సరాలు పదవీ కాలంలో ఉంటారని దుర్గారావు తెలిపారు. ఎన్నిక పరిశీలకులుగా పూర్వ అధ్యక్షులు రఘువీర శాస్త్రి, నాని వ్యవహరించారు. తాళ్లపూడి మండల ఏ.పి.టి.ఎఫ్ శాఖ నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులు గా వై శంకరం, అధ్యక్షులుగా కె.ప్రసాద రావు,ప్రధాన కార్యదర్శిగా ఎం శోభన్ బాబు,ఉపాధ్యక్షులుగా జి రాజారత్నం, పి.కనక దుర్గ, వి శాంత కుమారి, కార్యదర్శిలుగా జి వి కె రాజు, టి. రమాదేవి, కె మంజు, సి హెచ్ భాస్కర్,జిల్లా కౌన్సిలర్లు గా బి ఏ ఎన్ మూర్తి,కె రామ మోహన రావు, పి సుభాషిణి, జి కృష్ణ, హెచ్ పద్మ శ్రీమణి, ఆడిట్ కమిటీ సభ్యులుగా కె శేషాబాయమ్మ,ఎ ఎస్ మధులత లు ఎన్నికయ్యారు.



# ఆర్ టి ఈ సవరణ కోరుతూ ఎంపీ లకు వినతి పత్రం అందజేత

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్టంలోని ఎంపీ లకు టెట్ నుండి మినహాయింపు ఎన్ సి టి ఈ ఇచ్చిన జీ వో కంటే ముందు అప్పోయింట్మెంట్ అయిన ఉపాధ్యాయు లందరికి ఇవ్వాలని , అందుకోరకు కేంద్ర మానవవనరుల మంత్రితో చర్చించి సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు వల్ల దేశంలోని ఉపాధ్యాయు లందరికి మానసిక క్షోభ కలిగిందని తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది లేదా విద్యాహక్కు ఆర్ టీ ఈ 2009ను పార్లమెంట్ లో చట్ట సవరణ చేయాలనీ, పార్లమెంట్ సెషన్ ప్రశ్నలు లేవనెత్తాలని పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రం అందజేయడం జరిగింది.అందులో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి డీకే అరుణ కి వినతిపత్రం అందజేసిన తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హన్మంత్ రావు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నావత్ సురేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , వరప్రసాద్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ , కోట్ల కాశీ రావు , అమరేందర్ రెడ్డి , చలపతి , మన్నెం పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి శ్రీరామ రక్ష సీఎంఆర్ఎఫ్

## కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి.

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 130 – సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన సత్యవతి రౌత్ (18) తండ్రి జయదేవ్ రౌత్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1 లక్ష 50 వేల రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ జి.హేమలత సురేష్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులు సత్యవతి రౌత్ కు ఎల్వోసీ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గారావు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# కలాల్ సుభాన్ గౌడ్ అద్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్, దీప్తి శ్రీ నగర్, సాలిటైర్ ఎలైట్ అపార్ట్మెంట్ లో అయ్యప్ప మాలధారి కలాల్ సుభాన్ గౌడ్ అద్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడి పూజ అంగరంగ వైభవంగా కన్నుల పండుగ లా భక్తుల శరణు గోశలతో స్వామి వారి భక్తి పారవశ్య పాటల తన్మయత్వంతో ఘనముగా జపుకున్నారు.ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి శుభాన్ గౌడ్ దంపతులు, కుమారులు కన్నె స్వామి అశ్రిత్ గౌడ్, రోహిత్ గౌడ్, బంధువులు శ్రీనివాస్ గౌడ్, శుభాకర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర మహిపాల్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజా అనంతరం అన్న సమారాధన, స్వాముల కీ భిక్ష కార్యక్రమం అనంతరం తాంబూలం అందించి స్వాముల ఆశీర్వచనాలు పొందారు. పురప్రముఖులు, కాలనీ వాసులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



# సితారే గోల్డ్ డైమండ్స్" షోరూం ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

సుచిత్ర చౌరస్తాలో నూతనంగా ఏర్పాటుచేసిన "సితారే గోల్డ్ డైమండ్స్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన డిజైన్లను వినియోగదారులకు అందుబాటులోకి తెస్తూ "సితారె గోల్డ్ డైమండ్స్" దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, కుమార్, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, బాల మల్లేష్, జయం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు యూనిఫారమ్ లు పంపిణీ చేసిన

## - ఏమ్ ఆర్ వై ఫౌండేషన్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మసీదబండ, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్, ఏమ్ ఆర్ వై ఫౌండేషన్ ఫౌండర్ మరబోయిన రవి యాదవ్ శనివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీదబండ లో ఆటో యూనియన్ చేత నిర్వహించబడిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు యూనిఫారమ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ఎస్ ఐ రమేష్ హాజరు కావడం విశేషం.ఏమ్ ఆర్ వై ఫౌండేషన్ తరఫున, ఐఐటీ ఆటో యూనియన్, డి ఏ ల్ ఎఫ్ ఆటో యూనియన్, ఏచ్ సి యూ డిపో ఆటో యూనియన్ 150 మంది ఆటో, డ్రైవర్లకు యూనిఫారమ్లు పంపిణీ, ఆటో యూనియన్ నేతలు, స్థానిక ఆటో డ్రైవర్లు హాజరయ్యారు. రవి యాదవ్ వ్యక్తిగతంగా ప్రతి డ్రైవర్ కు యూనిఫామ్అందచేయడం ప్రతి ఒక ఆటో కి యూనియన్ పోస్టర్ అతికించడం జరిగింది.మారబోయిన రవి యాదవ్ ప్రత్యేక సందేశం: ఆటో డ్రైవర్లు మన సమాజం యొక్క నిజమైన హీరోలు. వారి కష్టాలు దృఢనిశ్చయం మనందరికీ ప్రేరణ. ఏమ్ ఆర్ వై ఫౌండేషన్ పేరుతో చేస్తున్న ఈ చిన్న సహాయం మా వినమ్ర సేవ. ఏమ్ ఆర్ వై ఫౌండేషన్ ఎల్లప్పుడూ ఆటో సోదరులకు అండగా ఉంటుంది. భవిష్యత్తులో కూడా వారి అభివృద్ధి కోసం ముందుకు ఉంటాము. శేరిలింగంపల్లి ఆటో అన్నలకి అండగా, పదవిలో ఉన్నా లేకున్నా సేవా భావం ఉండాలి, ఇది రాజకీయ సేవ కాదు, నా ఫౌండేషన్ ఒక సేవ , ప్రతి మధ్య తరగతి వారికి సహాయం చేయడానికి ఈ సేవ ద్వారా ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ ఏం ఆర్ వై ఫౌండేషన్ లో కుటుంబ సభ్యులు లాగానే కలిసిమెలిసి ఉంటామని సభ ముఖ్యంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సలహాదారులు కే.ఎన్. రాములు, గడ్డం శ్రీనివాస్, వాకిటి శంకర్, జంగయ్య, సయ్యద్ ఖాజా పాషా, వడ్డే మల్లేష్, మొహమ్మద్ సాజిద్, ఎరుకల ఈశ్వర్, శ్యామ్, వ్ బాలరాజ్, వెంకటేష్ గౌడ్, ఎం.డి. బషీద్, నర్సింహా గౌడ్, స్వామినాథ్, వెంకటాచారి, వెంకటరెడ్డి, ఆర్.జమ్మయ్య, రాంబాబు, శ్రీకాంత్







యాదవ్, రాజు చర్య, గడ్డ మహేష్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శివాజీ, మహేష్, శ్రీశైలం యాదవ్, అనిల్ యాదవ్, ప్రేమ్, ప్రవీణ్ యాదవ్, వెంకట్, శశికళ, రామ దేవి, ఆశ మారాజు, లక్ష్మి, దివ్య, అనిత, నాగమణి, నాగమణి, పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొని ఏం ఆర్ వై ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక హక్కులు కాలరాస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లు వెంటనే ఉపసంహరించుకోవాలి

## సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్

**నీలగిరి ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే ఉపసం హరించుకోవాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించే కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ అమలుకు విడుదల చేసిన నోటిఫికేషన్ ను ఉపసం హరించుకోవాలని.4 లేబర్ కోడ్స్అమలు వల్ల కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను కారు చౌకగా కట్టబెట్టడం కోసం కేంద్ర బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికుల పనిగంటలు పెరుగుతాయని అసంఘటితరంగ కార్మికులకు చట్ట పరిధిలో లభించే హక్కులు పూర్తిగా నిర్వీర్యం అవుతాయని 2020లో పార్లమెంట్లో పెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దాదాపు 5 సంవత్సరాల నుండి దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటి అమలుకు




ఇప్పుడు పచ్చ జెండా ఊపిందని అన్నారు కార్మిక వ్యతిరేక బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులోకం తిరగబడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్. వీరేష్. దుర్గా నాయక్. తిమ్మప్ప. మల్లారెడ్డి శ్రీశైలం యాదవ రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తల్లి దీవించినా - దేవుడు కనికరంచలేదు

## కిడ్నీ సమస్య తో నెలరాలిన విద్యా కుసుమం...అమెరికా వెళ్లి మాస్టర్ చేసిన చిట్టీమల్ల చందు అమెరికా లోనే పని చేయని రెండు లు కిడ్నీలు తల్లి కిడ్నీ ఇచ్చిన దక్కని ప్రాణం

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కొడుకును బ్రతికించుకోవాలన్న ఆ ముసలి తల్లి ప్రయత్నన్ని దేవుడు కూడా సహకరించలేదు...అమెరికా వెళ్లి చదువుకున్న తన కొడుకు ఎంతో ఉన్నత స్థానం లో ఉంటాడని ని కలలు కన్న ఆవృద్ధ తల్లి తండ్రులకు విషాదమే మిగిలింది. చివరివరకు చేసిన ప్రార్ధన కు దేవుడు కనికరించలేదు. హృదయవిధరకంగా ఉన్న ఈ సంఘటన శనివారం చింతలో జరిగింది..... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ లో నివాసం ఉండే చిట్టీమల్ల గురువయ్య.... లింగమణి దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కొడుకులు ఒక కూతురు. వీరిలో చిన్నవాడు చిట్టీమల్ల పూర్ణ చంద్రం ( 26)గత కొద్దీ రోజులుగా కిడ్నీ సమస్య తో బాధపడుతున్నాడు. ఇతనికి తల్లి కిడ్నీ సహాయం చేసినా ఫలితం లేకుండా పోయింది. శనివారం సమస్య అధికం కావడం తో కను ముశాడు.మృతుడు చందు ఇటీవలే అమెరికా కు మాస్టర్ చేయానికి వెళ్ళాడు. అక్కడికి వెళ్లిన తర్వాత కిడ్నీ సమస్య రావడంతో అమెరికాలోనే మిత్రుల సహాయం తో వైద్యం అందించారు. తీరా పరీక్షలు వ్రాసే సమయానికి రెండు కిడ్నీలు పనిచేయక పోవడంతో అమెరికానుండి ఇండియాకు హుటాహుటిన తీసుకొని రావడం జరిగింది. కుటుంబంలో ఒక్క తల్లి కిడ్నీ మాత్రమే అతనికి సరిపోతుందని వైద్యులు చెప్పడం తో తనకంటే తన కొడుకు భావష్యత్తు ముఖ్యం అని భావించిన తల్లి అందుకు అంగీకరించడం తో కిడ్నీ మార్పిడి చేశారు.ఆ తర్వాత అమెరికా వెళ్లి పరీక్షలు రాసిన తరువాత మళ్ళీ కిడ్నీ సమస్య రావడంతో ఇండియకి వచ్చాడని



తెలిపారు. కానీ ఆరోగ్యం బాగుపడుత్నదని భావించానని వారు తెలిపారు. కోటి ఆశలతో కొడుకు బాగుండాలని తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా కిడ్నీ అందించిన ఆ తల్లి పడుతున్న దుఃఖన్ని చూస్తే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు.

# అపర్ణ గార్డెనియా లో అయ్యప్ప స్వామి మహా పడి పూజా పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

చందానగర్ పీ.జే.ఆర్ ఎంక్లేవ్ లోని అపర్ణ గార్డెనియా కాలనీలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మపథంలో నడచే అయ్యప్ప భక్తులకు ప్రత్యేకమైన ఈ పడి పూజను గురు స్వాములు పురోహితులు వేద మంత్రోచ్ఛారణ శరణు ఘోషల మధ్య ఆచారప్రకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ యువ నాయకులు రవి కుమార్ యాదవ్, భక్తజనుల మధ్య ప్రసంగిస్తూ,అయ్యప్ప స్వామి అనేది నమ్మకం, నియమం, నియంత్రణలకు ప్రతీక. ఆ యన ఆశీస్సులు ప్రతి కుటుం బంపై, ప్రతి ఇంటిపై ఎల్లప్పుడూ వర్షించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను అని అన్నారు. తదనంతరం కట్ల చంద్ర శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ, సమాజ సేవలో ధార్మిక కార్యక్రమాల పాత్ర ముఖ్యమని, ఆధ్యాత్మికత మనసుకు ప్రశాంతతను, కుటుంబాలకు శ్రేయస్సును తీసుకువస్తుందని పేర్కొన్నారు. కాలనీ లలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తరచూ నిర్వహించడం శుభపరిణామాలకు దారితీస్తుందని అన్నారు. కార్యక్రమంలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గణనీయంగా పాల్గొనగా, పడి పూజ అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సంగీత



బృందం నిర్వహించిన భక్తిగీతాలు కార్యక్రమానికి మరింత భక్తి వాతావరణాన్ని కలిగించాయి. అయ్యప్ప మాలదారులు, స్థానిక యువత ప్రత్యేక పడి ప్రదర్శన ఇవ్వగా, భక్తులు హరిహర సుతుని నామ స్మరణలో తేలిపోయారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, చందానగర్ డివిజన్ నాయకులు, వివిధ కాలనీల వాసులు, మహిళాలు ప్రతినిధులు, అయ్యప్ప సేవాసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కాలనీ కమిటీ సభ్యులు సమన్వయం తో సహకరించి విజయవంతం చేసినందుకు గాను పడిపూజ నిర్వాహకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు..

# దేవరకొండలో ఆర్ అండ్ ఆర్ గెస్ట్ హౌస్ నుండి మేకలబండ మార్గంలో కొత్త మట్టి రోడ్ నిర్మాణానికి భూమిపూజ

పది లక్షల రూపాయల వ్యయంతో మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి శ్రీకారం. ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ చేతుల మీదుగా ప్రారంభం.

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ గెస్ట్ హౌస్ నుండి మేకలబండ వరకు మూడు కిలోమీటర్ల పొడవుతో నూతన మట్టి రోడ్డు నిర్మాణ పనులకు నేడు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ భూమిపూజ చేసి పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. మొత్తం రూ.10 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో ప్రతి ప్రాంతం సమానంగా అభివృద్ధి చెందాలి అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని. మేకలబండ ప్రాంతలో ఉన్న రైతులకు ఎన్నో రోజుల నుంచి ఉన్న రోడ్ సమస్యను గుర్తించి ఈ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించాం అని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడడంతో పాటు, ప్రయాణం మరింత సులభతర మవుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా మెరుగుపరిచే దిశగా కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్



సిరాజ్ ఖాన్, శ్రీశైలం దేవస్థాన బోర్డు సభ్యులు చిలువేరు కాశీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, గాజుల ఆంజనేయులు, వనం జగదీష్, జింకల లింగమయ్య, జంగయ్య, సంజీవ, కేశవులు, అంకూరి మల్లయ్య పద్మశాలి సంఘ సభ్యులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో కోతుల కుక్కల బెడద నివారించాలని వినతి

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:




కొండమల్లెపల్లి పట్టణంలో కోతుల, వీధి కుక్కల బెడదను అరికట్టి వాటిని దూర ప్రాంతాలకు తరలించాలని కోరుతూ శనివారం సాగర్ రోడ్ తిరుమల నగర్ కు చెందిన పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శి డాకు నాయకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో కోతుల, వీధి కుక్కల తో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. కోతులు ఇంట్లో ఉన్న ఆహార పదార్థాలను తీసుకవేళ్ళడమే కాకుండా ఇంటి పైన ఆరవేసుకున్న బట్టలను చిందరవందరగా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలు గుంపులు గుంపులుగా కాలనీల్లో తిరుగుతూ ద్విచక్రవాహనాలకు అకస్మాత్తుగా అడ్డంగా వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అలాగే చిన్నపిల్లలు కాలనీలో ఇంటి నుండి బయటకి వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కోతులు, కుక్కల బెడదను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ కాలనీ వాసులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సురకారపు చిన మారయ్య, నీల లక్ష్మయ్య, జేట్టమోని యాదయ్య, బుచ్చి రెడ్డి, ముచ్చర్ల కరుణాకర్, వెంకటేశ్వర్లు, కామిశెట్టి శ్రీను, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకై పోలీసు వ్యవస్థ పనిచేస్తుంది

- కుటుంబాల కోసం స్వీయ రక్షణ జాగ్రత్తలు తప్పనిసరి.- ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి.- క్రాసింగ్ ల వద్ద రోడ్డు దాటడంలో స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.
- నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

నీలగిరి వార్త, సూర్యాపేట:-

రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. దీనిలో భాగంగా రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తుందని, రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం, గ్రామీణ రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేయడం లాంటి చర్యలు చేపట్టిందని తెలిపారు. దీనిలో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 65 కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్ జంక్షన్ ను పరిశీలించారు. వాహనాల యొక్క వేగం, ప్రజల రాకపోకలు, రోడ్డు క్రాసింగ్, ఇంజనీరింగ్ లోపాలు, లైటింగ్ ఏర్పాట్లు, బారికేడ్ ల ఏర్పాటు మొదలగు అంశాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పోలీస్ నిరంతరం ప్రజల రక్షణలో కృషి చేస్తుంది, ప్రజాభద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తపనతో ముందుకు వెళ్తున్నామని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద స్థానిక ప్రజలు ఎక్కువగా ప్రమాదాలకు




గురవుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాద స్థలాల వద్ద స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉంటూ రోడ్లు దాటాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులపై వాహన నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని, రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయవద్దని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా 43 రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేశామని, రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలే శ్రీరామరక్ష, ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహాసభలను జయప్రదం చేయండి

జూలకంటి విజయలక్ష్మి ఐద్వా రాష్ట్ర కమిటీసభ్యురాలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 22

మునగాల:అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం( ఐద్వా ) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వారాష్ట్రకమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం నేలమర్రి లో ఐద్వా గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారలో ఐద్వా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ ఐద్వా సంఘం ఏర్పడిన నాటి నుండి మహిళ సమాన హక్కుల కోసం విద్య కోసం బాల్యవివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్ట, వరకట్న వేధింపుల, గృహహింస నిరోధక చట్టం తదితర సమస్యల పైన పనిచేస్తుందన్నారు. ఈ తరుణంలో జరుగు రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో అఖిలభారత ప్రజాతత్రం మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 తేదీ నుండి 28 వరకు జరుగుతున్నవి ఈమహాసభకు దేశ నలుమూలల నుండి అనేకమంది మహిళా ప్రతినిధులు హాజరవుతున్నారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈమహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఐద్వాసంఘంజిల్లాకమిటీ సభ్యురాలు బచ్చలకూర మంగమ్మ, మహిళా సంఘం నాయకులు బి మాధవి, బి నాగమణి, బి ఉమా,ఆర్ సత్యమని, బి భద్రమ్మ,బి ఎల్లమ్మ, ఆర్ రేణుక,ఎన్ కవిత, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

దేవరకొండలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరై, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధుల సమక్షంలో అర్హత కలిగిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మహిళా సాధికారతే తెలంగాణ ప్రగతి అనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అందులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు అని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి మంది మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో 68,000కు పైగా చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నా యని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రం, మున్సిపాలిటీ కార్యాలయాల్లో నియోజకవర్గంలోని అర్హత కలిగిన ప్రతి మహిళకు చీరలు అందజేయబడతాయని ఆయన తెలిపారు. ఈ చీరలను రాజన్న సిరిసిల్ల హ్యాండ్‌లూమ్ నూలు రంగంలోనే తయారు చేయించడం వల్ల వేలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తోందని ఎమ్మెల్యే గతెలిపారు. తెలంగాణ చేనేత వృత్తి నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. చీరల పంపిణీ



సమయంలో ప్రతి మహిళా లబ్ధిదారుల వివరాలు నమోదు చేసి, భవిష్యత్ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఇది మహిళలకు మరిన్ని పథకాల ప్రయోజనాలు అందేలా చేస్తుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమని, ఈ కార్యక్రమం ద్వారా మహిళల గౌరవం, సాంస్కృతిక గుర్తింపు మరింత వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, మహిళాశక్తి కార్యక్రమాలు, గృహలక్ష్మి వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో లు డానియల్, చంద్రమౌళి, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, పార్లమెంట్ కో- ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, హనుమత్ వెంకటేష్ గౌడ్, డిపిఎం విజయలక్ష్మి, నాగలీల, పురుషోత్తం, విజయ్ కుమార్, ఎపిఎం లు మాతంగి కలమ్మ, కర్ణకంటి సరస్వతి, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర గౌతమి, రాంసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

నీలగిరి వార్త/ నవంబర్ 22/ మిర్యాలగూడ ప్రతినిధి:

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పగడాల శ్రీను గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందగ అతనికి అయినట్టువంటి ఆసుపత్రి ఖర్చులు అరవై వేయిల రూపాయల ఖర్చు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కును మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయంలో పగడాల శ్రీనుకు మంజూరైన సీఎం సహాయనిధి 60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అందజేశారు ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల అధ్యక్షుడు మాలి కాంత రెడ్డి,మాజీ ఎంపిటీసీ గంజి శ్రీనివాస్,మాజీ వార్డ్ మెంబర్ బొంగర్ల గిరి, పుట్టల వీరయ్య,డి. సైదులు తదితరులు పాల్గొన్నారు.




# బడిగంట మారుతుంది

సాయంత్రం 6:00 వరకు స్కూల్లోనే విద్యార్థులుక్రీడలు లేవు... సాంస్కృతిక కార్యక్రమాలు కరువు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాలలో సాయంత్రం 6 గంటలకు విద్యార్థులను వదిలిపెట్టడంతో విద్యార్థులు చీకటి పడే వరకు స్కూల్లోనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ నియమనిబంధనలు పాటించకుండా పలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులని స్టడీ అవర్స్ పేరుతో సాయంత్రం 6 గంటల వరకు స్కూల్లోనే ఉంచడంతో వారి బాల్యమంతా బడికే అంకితం అవుతుంది. కొన్ని ప్రైవేటు పాఠశాలలో ఉదయం ఏడు గంటలకు రావాలని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఉదయం 7 గంటలకు తరగతులు ప్రారంభం చేస్తున్నాయి. సాయంత్రం పూట 4:15 గంటలకు స్కూలు వదిలిపెట్టాల్సిన టైం అయినప్పటికీ ఆరు నుంచి పది వరకు విద్యార్థులను సాయంత్రం 6 గంటలకు వదిలిపెట్టడం అప్పటికే చలికాలం కావడంతో చీకటి పడుతుంది.. శివారు ప్రాంతాలు, పరిసర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు ఇంటికి చేరుకునేసరికి మరింత ఆలస్యం అవుతుంది. విద్యార్థులకు ఆటపాటలు గాని సాంస్కృతి కార్యక్రమాలు గాని తెలియడం లేదు. చాలా స్కూల్స్ లో ప్లే గ్రౌండ్ లు లేవు. వారంతా కేవలం పుస్తకాలు పురుగులాగా బట్టీలు పడుతూ




సృజనాత్మక కోల్ పోతున్నారు. దీనివలన వారిలో సామాజిక చైతన్యం లోపిస్తుంది. చాలా పాఠశాలలు ఐఐటి మెడిసిన్ పేరుతో విద్యార్థుల్ని బట్టి పట్టించి వారి భవిష్యత్తును పాడు చేస్తున్నాయని మేధావులు అంటున్నారు. ఐఐటి లో చేరిన విద్యార్థులు అక్కడి సిలబస్ తట్టుకోలేక ఆత్మహత్యలు పాల్పడుతున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి.. కాబట్టి విద్యార్థులలో సృజనాత్మక పెంచాలని తప్ప స్టడీ హవర్స్ పేరుతో వారి మీద సిలబస్ రుద్ద రాదని పలువురు మేధావులు అంటున్నారు.. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవు రోజులు, రెండవ శనివారం కూడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ వారి బాల్యాన్ని పాఠశాలకే పరిమితం చేస్తున్నాయి. జిల్లా విద్యాశాఖ స్పందించి ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వం నిబంధన ప్రకారం నడిపించాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:15 వరకు పాఠశాలలు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 22:

మండలంలోనిదామెర గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిడాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినసందర్భంగా ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లుఇట్టి అవకాశాన్నిగ్రామ ప్రజలు స్వదినియోగంచేసుకోవాలని. నిర్వాహకులు పూదరిఅంజన్ కుమార్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.






# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ మేరా యువభారత్ వారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు శనివారం దేవరకొండలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూసర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఒక భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, భారతదేశపు మొదటి ఉప ప్రధానమంత్రి. స్వాతంత్ర్యం తర్వాత, ఆయన 500కు పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారు, అందుకే ఆయనను "భారతదేశపు ఉక్కు మనిషి" అని పిలుస్తారు. ఆయన గుజరాత్‌లో జన్మించారు, ఇంగ్లాండ్‌లో బారిష్టర్ పట్టా పొందారు, మరియు గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు అని అన్నారు. విద్యార్థులు యువత మహనీయులను మరవరాదని వారి ఆశయ సాధనకై ఎప్పుడు ముందుండాలని ఈ సందర్భంగా వారు. జాతీయ సమైక్యత దేశభక్తిని పెంపొందించడం ప్రత్యేకంచి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలోస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి ఆర్డిఓ రమణారెడ్డి,సీఐ వెంకట్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గౌరీనక్తమి ఉత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం ఆకారపు వారి గుడి స్టేషన్లో వరంగల్ శుక్రవారం గౌరీ నక్తమి అమ్మవారికి ఉదయం నుంచి మహిళలు ఒడి బియ్యం పోశారు. కాశీ విశ్వేశ్వర స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం జరిగింది దీంట్లో భక్తులు స్వయంగా పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు మహిళలు కైలాస గౌరీ నోచుకున్నారు 15 వందల మంది సుమంగళిలు ఈ యొక్క వ్రతంలో పాల్గొని పసుపు కుంకుమ తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం 6 గంటలకు మహిళలు లలితా పారాయణము ఖడ్గమాల త్రిశతి మొదలవి పారాయణం చేస్తూ కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆకార హరీష్ కుమార్ ఆలయ ఈవో పి కిషన్ రావు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.



## కిలా వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన

### జిల్లా రిజిస్టర్ ప్రవీణ్ కుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని ఉర్సు గుట్ట వద్ద ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ శనివారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న ఆస్తుల రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు రికార్డులను ఆన్లైన్ చేయాలని సూచించారు. సాధారణ తనిఖీలలో భాగంగానే ఖిలా వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించినట్లు డీఆర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ వెంకట్ లాల్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## 24 నుండి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2025%-%26 విద్యాసంవత్సరం ప్రథమ సంవత్సరంలో బి.ఎ., బి.కాం., బి.ఎస్.సి. చదువుకుంటున్న విద్యార్థుల మొదటి సెమిస్టర్ డిగ్రీ పరీక్షలు ఈ నెల 24వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించబడనున్నాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షలు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగనున్నాయి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ వెంట తీసుకొని, పరీక్ష సమయానికి ముందుగానే కళాశాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్షల్లో ఏ విధమైన అక్రమాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక స్క్వాడ్ను ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులందరూ పరీక్షలను క్రమశిక్షణతో, నిబంధనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో రాయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మహానగర పాలక సంస్థ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ చేసి పదోన్నతి పొందిన అధికారిని

### శాలువాతో సత్కరించిన 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగర పాలక సంస్థలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో అనేక సంవత్సరాలు ఏఈగా పనిచేసిన డి సంతోష్ కుమార్ ఇటీవల పదోన్నతి పై డిఈగా నియమితులైనందులకు కరీమాబాద్ వార్డ్ ఆఫీసులో40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి శాలువా క ప్పి శు భాకాంక్షలు తెలిపినారు వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల ఎలక్ట్రికల్ సంబంధించిన విషయం డి సంతోష్ కుమార్ కు తెలుసునని అటువంటి వారి సేవలు అవసరమని రాబోవు రోజులలో ఉన్నతమైన హోదాలో సంతోష్ కుమార్ రాణించాలన్నారు ఇట్టి కార్యక్రమంలో జి డబ్ల్యూ ఎం సి ఎలక్ట్రికల్ ఏఈ జి నరేష్ ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ జనరల్ జోన్ నూతన డీసీపీగా దారా కవిత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ సిటీ పోలీస్ సైబర్ విభాగం పనిచేస్తున్న దార కవితను వరంగల్ సెంట్రల్ జోన్ నూతన డిసిపి గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# మారేడుమిల్లి ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలి

### కాశిబుగ్గ జంక్షన్ లో నిరసన తెలియజేసిన న్యూ డెమోక్రసీ నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈనెల 18 19 తేదీలలో మారేడుమిల్లి అడవుల్లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆ పార్టీ నాయకులు ఈరోజు కాశిబుగ్గ జంక్షన్ లో ధర్నా చేశారు. 15 నిమిషాలకు పైగా జరిగిన జరిగిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు కేంద్రంలోని మోడీ అమిత్ షా ల ప్రభుత్వం మధ్యభారతంలో హత్యా కాండ చేస్తున్న దని వారు విమర్శించారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు ప్రభుత్వం కూడ బలుపుకొని నిరాయుదులుగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు హిడ్మా టెక్ శంకర్ తో పాటు 13 మందిని ఆంధ్రప్రదేశ్లో అరెస్టు చేసి అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్లో చంపివేశారని వారు ఆరోపించారు .అడవి ప్రాంతంలో ఉన్న ఖనిజ సహజ సంపదలను సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలకు దేశ బడా కార్పొరేట్లకు అప్పగించడం కోసమే ఈ నరమేధాన్ని చేస్తున్నదని వారన్నారు.రాజ్యాంగం లోని 5,6వ షెడ్యూల్ లను ను ఉల్లంఘించి ఆదివాసి హక్కులను హరించి ఈ దారుణానికి పాల్పడుతున్నదని వారన్నారు. ఆపరేషన్ కగార్ ను ఆపేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బండి కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్ మరి మహేష్ పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంద్రతి హరిబాబు కరుణాకర్ చేరాలు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




# 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాల మహోత్సవం

### ముఖ్య అతిథులుగా మాజీ మేయర్, తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వందేమాతర గీతం ఈనాటికి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సర కాలం పాటు వందేమాతర గీతాన్ని పూర్తిగా నాలుగు చరణాలు పడాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వరంగల్ నగరంలోని 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో వందేమాతర గీతాన్ని వీనస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కాలనీ వాసులతో కలిసి గీతాన్ని ఆలకించారు. అనంతరం రాజేశ్వర్ రావు గారు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం వదిలి వెళ్ళిన తర్వాత వందేమాతర గీతాన్ని ఆలపించి భారతదేశ ఆవున్నతుని చాటుకున్నారని ఎందరో మహానుభావులు అని అన్నారు. తర్వాత కాలంలో వందేమాతర గీతం ఒక చరణానికి పరిమితమైందని ఈ గీతం నాలుగు చరణాలతో కలిసి ఉందని రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ గీతాన్ని పూర్తిగా నాలుగు చరణాలతో ఆలపించాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఘంటాపదంగా చెప్పారు. అనంతరం విద్యార్థులకు స్వీట్ల తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , రత్నం సతీష్ షా గారు, వన్నాల వెంకట రమణ గారు, జిల్లా నాయకులు బ్యాకం హరిశంకర్, మాచర్ల దీన్ దయాళ్, ఇనుములా అజయ్,కొంతం సంగీత్, శివనగర్ మండల అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, మండల నాయకులు దుస్స శ్రీధర్, నవీన్, బంక రాజ్కుమార్, మునుపటి ఎల్లయ్య, పతి జంపయ్య, మునుపటి నవీన్, జోగు మధు, కొండా మహేశ్వర్, మేడిశెట్టి శివకుమార్, ఆకారపు షేకర్, పుప్పాల శ్రీనివాస్, బల్లనే లోకేష్, భాను, దేశభక్తులు, కాలనీ ప్రముఖులు రాజు, గోపగాని శంకర్, వేల్పుల రమేష్, మహమ్మద్ రజియా సుల్తానా పాల్గొన్నారు. బొజ్జ మురళి, బోళ్ల యాదగిరి, సతీష్, హనంకొండ స్వామి, పెసారు వెంకన్న పాల్గొన్నారు.



# బిటీ రోడ్డు కుడా వెంచర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

### ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామ శివారులో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న యూనిసిటీ వెంచర్ అభివృద్ధి మరియు బిటీ రోడ్డు నిర్మాణానికి 10కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అందరి సహకారంతో నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే నగరానికి ఏయిర్ పోర్ట్, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ పార్క్, స్పోర్ట్స్ స్కూల్ లతో పాటు నగర అభివృద్ధి నగర ప్రజల ఎన్నో ఏళ్ల కల అయినటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు 4వేల కోట్లు మంజూరు ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలకు సమప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి కి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పై కి అభినందనలు తెలిపారు. వెంచర్ వరకు నిర్మించే నాలుగు లైన్ల బిటీ రోడ్డును ఉనికిచర్ల గ్రామం వరకు పొడిగించాలని కోరారు. ఇదే ప్రాంతంలో ఇంటర్నేషనల్ క్రికెట్ రాబోతుందని అన్నారు. బిసిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతున్న క్రికెట్ స్టేడియం తో గణనీయమైన అభివృద్ధి జరగనుందని తెలిపారు. అలాగే భవిష్యత్ లో ఈ రహదారిని ఉనికిచర్ల నుండి రాపాకపల్లి, దేవునూరు గుట్టల వరకు నిర్మించనున్నట్లు తెలిపారు. దేవునూరు గుట్టలను ఎకో టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంత ప్రజలకు హాలీడే లలో సేద తీరేందుకు ఆక్సీజన్ పార్కులు, ట్రెక్కింగ్, రాత్రి బస చేసేందుకు రిసార్ట్ వంటి సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ నిర్ణయం బట్టే తన నిర్ణయం ఉంటుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. నవంబర్ 23లోపు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చారని దానిపై మరింత సమయం కావాలని స్పీకర్ ని కలిసి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై స్పీకర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. గత 10ఏళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అధికార పార్టీలో ఉండి కూడా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రజలకు హామీలుకు, నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ఎస్సీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధికి 14కోట్ల నిధులు తీసుకురాగాలిగాని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న రెండు పర్యాయలలో చాలా మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని, అందులో కొంత మందికి మంత్రి పదవులు సైతం కట్టబెట్టారని ద్వాజమెత్తరు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించిందే కేసీఆర్ అని ఆరోపించారు. వాళ్ళు చేస్తే సంసారం వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. ఒకవేళ ఉప ఎన్నికలు వచ్చినా పోటీ చేసేది కడియం శ్రీహరే ప్రజలు గెలిపించేది కడియం శ్రీహరినే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చాహత్ బాజ్ పై, కుడా అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలిముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. ఈ మొబైల్ వాహనం లో విధులు నిర్వహించేందుకు ఆరుగురు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందజేయడం జరిగిందని సీపీ తెలియజేసారు. ఈ కార్యక్రమం డిసిపి అంకిత్ కుమార్,గుణ శేఖర్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు, ఆర్. ఐ లు, ఫింగర్ ప్రింట్ ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ లోని పైపు లలో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలి

**నగర మేయర్ గుండు సుధారాణి. వరంగల్ డి మార్ట్ వద్ద చెత్త తొలగింపు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అండర్ గ్రౌండ్ లోని పైపు లలో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శని వారం వరంగల్ పరిధి డి మార్ట్ ప్రాంతం వద్ద, పోచమ్మ మైదాన్ వద్ద పైప్ లైన్ ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో పరి శీలించి సమర్థవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరంగల్ డీ మార్ట్ ప్రాంతం లో అండర్ గ్రౌండ్ లో ఉన్న పైప్ లలో చెత్త చెదారం పేరుకుపోయి మురికి నీరు బయటకు వెళ్లలేక రోడ్డు మీద డ్రైనేజీ నీరు ప్రవ హించడం తన దృష్టికి రావడం జరిగిందని ఇట్టి సమస్యకు పరిష్కారం చూపడానికి వీలుగా ఆ ప్రాంతం లో భూమి లోపల ఉన్న పైప్ లలో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగించి పరిష్కారం చూప డానికి హైదరాబాద్ నుండి బృందాన్ని పిలిపించి యంత్రాల ద్వారా తొలగింపు చేపడతారని పైపుల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగిస్తారని దీని వల్ల భవిష్య త్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తవని అండర్ గ్రౌండ్ లో గల పైపుల లో ఉన్న చెత్త ను తొలగించడానికి వరంగల్ ప్రాం తం లో దశల వారీగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని మేయర్ అన్నారు. దేశాయి పేట ఫిల్టర్ బెడ్ నుండి పోచమ్మ మైదాన్ ప్రాంతం లో తరచుగా



లీకేజీ లు ఏర్పడడానికి 1950 సంవత్సరం లో వేసిన పైప్ లైన్ కారణం అని, ఒకచోట లీకేజీ అరికట్టగానే ఇదే ప్రాంతం లో మరో లీకేజీ లు ఏర్పడు తున్నాయని ఇట్టి సమస్యకు శాశ్వత పరి ష్కారం చూపడానికి కొత్త పైప్ లైన్ వేయడం జరుగుతుందని అన్నారు. దీని వల్ల ఈ ప్రాంతం లో లీకేజీ ల సమస్య శాశ్వతంగా ప్రిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనా రాయణ డిఈ సతీష్ ఏఈ లు హబీబ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతి ఆర్గనైజేషన్ తో ఆర్ట్స్ కాలేజీ ఎం ఓ యు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో బెంగళూరు ఆధారిత ఉన్నతి, ఇన్ఫోసిస్ తో సహా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా టైయాప్ కలిగి ఉన్న ఆర్గనైజేషన్తో ఈరోజు మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ఒక సంవత్సరానికి గాను చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ ఎం ఓ యుతో ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్ తో పాటు ఇంకా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా ట్రైనింగ్ పొందడం కాకుండా రిక్రూట్మెంట్ అయ్యే అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉన్నతి ఆర్గనైజేషన్ నుంచి మేనేజర్ అండ్ ట్రైనర్ రఘువర్మ , ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా




# రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.హనుమకొండ హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాలు లో వర్ధన్నపేట నియోజకవర్గం లోని హసన్ పర్తి, ఐనవోలు మండలాలకు చెందిన.మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎంపీ కడియం కావ్య, పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ మహిళా సంక్షేమానికి, అభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాలులో మహిళా ఉన్నతి -తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజ కవర్గం పరిధిలోని హసన్ పర్తి, ఐనవోలు మండలాలకు చెందిన చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎంపీ కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగ రాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరం గల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లా డుతూ ఇందిరా గాంధీ అంటేనే ఉక్కు మహిళా అని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో కోటి మంది మహి ళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్ప ంతో మహిళలకు సంక్షేమ, అభివృద్ధి పథ కాలను అందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను మహిళల ద్వారా ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. మహిళలు వ్యాపార రంగం లోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళలకు వెన్నంటి ఉందన్నారు. ఒక ప్పుడు మహిళలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ఒప్పుకునే పరిస్థితి లేదని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తామని బ్యాంకులే ముందుకు వస్తున్నా యని పేర్కొన్నారు. ప్రతి రంగంలోనూ మహిళలను ముందుకు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు జరుగుతుం దన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తు న్నారని పేర్కొన్నారు. మహిళా సంఘాలను ముందుండి నడిపిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థి కాభివృద్ధి సాధించాలన్నారు. ఆడపడుచులు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా




లేకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన చేసుకుంటూ ముందుకెళు న్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుం దన్నారు. ఇటీవల జిల్లాలో వరదలు వచ్చిన ప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ముంపు ప్రజల సంక్షేమ పథ కాలన రైతును ఆదుకునే ప్రభుత్వం అని, ప్రజల అభివృద్ధికోసం అంకిత భావంతో పనిచేస్తున్న ప్రభుత్వం అన్నారు. తాము నాయకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మొక్కవోని ధైర్యం తో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తున్నామన్నారు. ఆకాశ రంగు ను నేలకు దించుతూ మహిళలకు నీలి రంగు చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుం దన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు భూమాత కు ఉన్నంత ఓపిక ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హసన్ పర్తి, ఐనవోలు మండలాలకి చెందిన మహిళా సంఘాల ప్రతి నిధులు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు చాలా బాగున్నాయని, ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హసన్ పర్తి, ఐనవోలు మండలాల ఎంపీడీవోలు సుమన వాణి, నర్మద, ఇతర అధికారులు, హసన్ పర్తి, ఐనవోలు మండలాల మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యలపై గంగపుత్రుల నిరసన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇటీవల ముదిరాజులను బి సి డి నుండి ఏ కు మార్చే విధంగా కృషి చేస్తానని వ్యాఖ్యలకు నిరసనగా వరంగల్ జిల్లా ప్రదేశ్ గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ (మత్స్యకార వృత్తి) చేపలు పట్టే వృత్తి కేవలం( బెస్త) గంగపుత్రులదే నని అన్నారు. చేపలు పట్టే వారిని మత్స్య కారులు అంటారని అన్నారు. ముదిరాజులు కేవలం సీజనల్ పండ్లు వ్యాపారం చేస్తారని అన్నారు. మత్స్యకారులను అభివృద్ధి చేస్తానని మంత్రి మాట్లాడితే బెస్తల జీవితాల్లో మార్పు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తాడని అనుకున్నామని కానీ ముదిరాజు కులాన్ని బి సి డి నుండి ఏ కు మారుస్తామని అనడం బెస్త లు జీర్ణించుకోవడం లేదని అన్నారు. మత్స్యశాఖ మంత్రి ఈ విధంగా మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామని వ్యతిరేకి స్తున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు పాక ఓంప్రకాష్,ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు,ప్రొఫె సర్ గోపు సుధాకర్,పిండి కుమారస్వామి, కిషన్,మహిపాల్, ఎర్ర కొమురయ్య,సదానందం, తులసి కళ్యాణి, పిండి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటి నుండి చెత్త ను అందించేలా చూడాలి

**నగర మేయర్ గుండు సుధారాణి. 24,25,28 డివిజన్ లలో క్షేత్ర స్థాయి లో శానిటేషన్ పరిశీలన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతి ఇంటి నుండి చెత్త ను అందించేలా చూడాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శని వారం క్షేత్ర స్థాయి శానిటేషన్ పరిశీలన లో భాగం గా 24,25,28 డివిజన్ లలో పర్యటించి తడి పొడి చెత్తను వేరుగా స్వచ్ఛ ఆటో కు అందించాలని స్థానికులకు సూచి ంచారు. ఈ సందర్భం గా మేయర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ ఏ విధం గా జరుగుతుంది తడి పొడి చెత్తను వేరుగా అందిస్తున్నారో లేదో పరిశీలించారు. చెత్త డబ్బాలు అంది ంచారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటో డ్రైవర్లు ఏ ఇంటి నుండి చెత్త రావడం లేదో గుర్తించి పెనాల్టీ వేసే విధం గా చూడాలని స్థానికులే స్వయం గా చెత్తను వేరు చేసి అందించాలని రోడ్ల మీద చెత్త పడకుండా చూస్తూ ఆటో కు చెత్త అందజేసేలా చూడాలని ఏదైనా ఇంటి నుండి చెత్త ఇవ్వకుంటే ఆ ప్రాంత జవాన్ సమాచారం అందజేసి నోటీసు ఇవ్వాలని,తడి పొడి చెత్త ను వేరు చేసి అందించాలని మోడల్ వార్డు లుగా తీసుకున్న 16 వార్డు లతో పాటు మిగతా వార్డు లలో వేరుగా చెత్త ను అందజేసేలా చూడాలని నిర్ణీత షెడ్యూలు ప్రకారం డ్రైన్ లను ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా చర్యలు చేపట్టడం తో పాటు ప్లాస్టిక్ ను వినియోగించని హోటల్ లను గుర్తించి అభినందించాలని వారిని ఆదర్శం గా తీసుకునేలా ప్రచారం కల్పించాలని ఈ



సందర్భం గా మేయర్ అన్నారు. అనంతరం పోతన నగర్ లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను సందర్శించి చెత్త తరలింపు వాహనాల కదలికలు ఏవిధం గా ఉన్నాయి ఎంత సమయం పడుతుంది అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఉన్న 3 కంటైనర్ ల పని తీరును మేయర్ అడిగి తెలుసుకున్నారు. కంటైనర్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించే విధంగా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ తేజస్వి శిరీష్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సానిటరీ ఇన్స్పెక్టర్ లు ట్రేడ్ వసూళ్ల పై దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్. సానిటరీ ఇన్స్పెక్టర్ లతో ట్రేడ్ వసూళ్ల పై సమీక్ష.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సానిటరీ ఇన్స్పెక్టర్ లు ట్రేడ్ వసూళ్ల పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో ట్రేడ్ వసూళ్ల పురోగతిపై సానిటరీ ఇన్స్పెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి ట్రేడ్ వసూళ్ల లో పురోగతి కనిపించడం లేదని సానిటరీ ఇన్స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్ల వారిగా శానిటేషన్ కార్యకలాపాలతో పాటు సమంతరం గా ట్రేడ్ వసూళ్ల జరిపే బాధ్యత ఎస్ ఐ ల పై ఉందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఇంటి నుండి చెత్త ను అందించేలా చూడాలి

**నగర మేయర్ గుండు సుధారాణి. 24,25,28 డివిజన్ లలో క్షేత్ర స్థాయి లో శానిటేషన్ పరిశీలన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతి ఇంటి నుండి చెత్త ను అందించేలా చూడాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శని వారం క్షేత్ర స్థాయి శానిటేషన్ పరిశీలన లో భాగం గా 24,25,28 డివిజన్ లలో పర్యటించి తడి పొడి చెత్తను వేరుగా స్వచ్ఛ ఆటో కు అందించాలని స్థానికులకు సూచి ంచారు. ఈ సందర్భం గా మేయర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ ఏ విధం గా జరుగుతుంది తడి పొడి చెత్తను వేరుగా అందిస్తున్నారో లేదో పరిశీలించారు. చెత్త డబ్బాలు అంది ంచారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటో డ్రైవర్లు ఏ ఇంటి నుండి చెత్త రావడం లేదో గుర్తించి పెనాల్టీ వేసే విధం గా చూడాలని స్థానికులే స్వయం గా చెత్తను వేరు చేసి అందించాలని రోడ్ల మీద చెత్త పడకుండా చూస్తూ ఆటో కు చెత్త అందజేసేలా చూడాలని ఏదైనా ఇంటి నుండి చెత్త ఇవ్వకుంటే ఆ ప్రాంత జవాన్ సమాచారం అందజేసి నోటీసు ఇవ్వాలని, తడి పొడి చెత్త ను వేరు చేసి అందించాలని మోడల్ వార్డు లుగా తీసుకున్న 16 వార్డు లతో పాటు మిగతా వార్డు లలో వేరుగా చెత్త ను అందజేసేలా చూడాలని నిర్ణీత షెడ్యూలు ప్రకారం డ్రైన్ లను ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా చర్యలు చేపట్టడం తో పాటు ప్లాస్టిక్ ను వినియోగించని హోటల్ లను గుర్తించి అభినందించాలని వారిని ఆదర్శం గా తీసుకునేలా ప్రచారం కల్పించాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. అనంతరం పోతన నగర్ లో గల సెకండ్ ట్రాన్స్ఫర్





స్టేషన్ ను సందర్శించి చెత్త తరలింపు వాహనాల కదలికలు ఏవిధం గా ఉన్నాయి ఎంత సమయం పడుతుంది అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఉన్న 3 కంటైనర్ ల పని తీరును మేయర్ అడిగి తెలుసుకున్నారు. కంటైనర్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించే విధంగా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ తేజస్వి శిరీష్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా మైనార్టీ నాయకుడు మహమ్మద్ అయూబ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా మైనార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ అయుబ్ నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రకటన విడుదల చేసింది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో వర్ధన్నపేట మండల పరిధిలోని గ్రామాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో టెక్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్షన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శృతి, తహశీల్దార్ విజయ్,మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు

## వెలిగేటి రవికుమార్ ఆధ్వర్యంలో 100 మంది చేరిక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ జాగృతి కార్యాలయం హైదరాబాద్ లో, వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు వెలిగేటి రవికుమార్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నుండి భారీ ఎత్తున మహిళలు, యువకులు జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హాజరై, ఇతర పార్టీల నుంచి వచ్చిన 100 మందికి జాగృతి కండువా కప్పి సభ్యత్వం ఇచ్చారు. జాగృతిలోచేరిన వారిలో మానుపాటి రమేష్, వెలిగేటి నరేష్, గుగులోతు రవి, దివ్యవాణి, చరణ్య, గోపిరెడ్డి వెంకటరెడ్డి, నామాల రాజేష్, క్రాంతికుమార్, రామ ప్రవీణ్, మురళి తదితరులు ఉన్నారు.గతంలో కూడా జాగృతి అధ్యక్షురాలు కవిత వరంగల్ పర్యటన సందర్భంగా వెలిగేటి రవికుమార్ భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించిన విషయం తెలిసిందే. వరదల సమయంలో నష్టపోయిన కుటుంబాలకు తన స్వంత ఖర్చులతో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి సేవాభావాన్ని చాటుకున్నాడు.వరంగల్ జాగృతిని మరింత బలోపేతం చేస్తూ అందరిని కలుపుకుంటూ నిరంతరం పనిచేస్తానని రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో రవికుమార్ నూరున్నిసా దంపతులను జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రత్యేకంగా అభినందించారు. జాగృతి అధ్యక్షురాలు కవిత వరంగల్ పర్యటనలో బాగంగా రవికుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అల్పాహారం చేశారు.త్వరలో వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా వెలిగేటి రవికుమార్ నియమితులు కానున్నారనే సమాచారం జాగృతి వర్గాల్లో చర్చనీయాంశమైంది.




# నాలుగు లేబర్ కోడ్స్ అమలను బిఎంఎస్ స్వాగతిస్తుంది

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

శాతవాహన ఎక్స్‌ప్రెస్, కరీంనగర్ :భారత ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను బిఎంఎస్ స్వాగతిస్తుందని భారతీయ మద్దూర్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ అన్నారు కరీంనగర్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక రంగానికి ఇది చారిత్రాత్మకమైన రోజు అని భారతదేశంలో ఇంత పెద్ద కార్మిక సవరణ మునుపుఎన్నాడు జరగలేదని వేతనాల కోడ్ 2019 సామాజిక భద్రత కోడ్ 2020 వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్ 2020 విషయాల్లో బిఎంఎస్ జాతీయ నాయకత్వం సవరణలు కోరడం జరిగింది దినికి కేంద్ర కార్మిక శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి పార్లమెంటు సమావేశంలో తగు సవరణలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు ఈ కోడ్ లు అమలు కారణంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి సామాజిక భద్రత, ప్రతీ కార్మికుడికి నియామక పత్రాలు,కనీస వేతనం, పిఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు లభిస్తాయి నిర్దిష్ట పనిగంటలు దాటితే ఓవర్ టైం వేతనం లభిస్తుంది 40 సంవత్సరాలు దాటిన కార్మికులకు వార్షిక ఆరోగ్య పరీక్షలు వంటివి లభిస్తాయి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే

**ప్రజాస్వామ్యపు గొంతు నులిమేస్తున్నారు. సిపిఐ జిల్లా స్థాయి సమావేశంలో కూనంనేని**

**చరిత్రలో నిలిచిపోయేలా శతాబ్ది ఉత్సవ ముగింపు సభ**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 2:**

బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని వీటిపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శాంతి చర్చలు జరిపే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని నిరాయుధులుగా దొరికిన మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం శనివారం -స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని -మాట్లాడుతూ కార్పొరేట్లకు ప్రకృతి సంపదను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే మావోయిస్టు పార్టీ నిర్మూలన శపథం చేశారని -ఆయన తెలిపారు. రాజ్యం పరిధిలో విచారణ జరిపే హక్కు ఉన్న జరపడం లేదని పట్టు కొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన తెలి పారు. మావోయిస్టులు ప్రజల కోసం పని చేస్తున్నారని ఈ దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన -తెలిపారు. మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించాలంటే మావోయిస్టులు ఏ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారో ఆ -సమస్యలను పరిష్కరించాలి తప్ప మావోయిస్టు పార్టీ నాయకులను కాల్చి చంపడం కాదని ఆయన తెలిపారు. దండకారణ్యంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రకృతి సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ యథాశక్తి ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. మతం పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి అదే సందర్భంలో సంపన్నులకు ఈ -దేశాన్ని తాకట్టుపెడుతుందన్నారు. కేవలం మతం పేరుతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు.




చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశం మోడీ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తుందన్నారు.

**చరిత్రలో నిలిచిపోయేలా సభ**

చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్లు సాంబశివరావు తెలిపారు. -డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ధ సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను సామ్రాజ్య వాద, భూస్వామ్య పెత్తందారి వర్గాలపై పోరాటం, సాధించిన హక్కులు, విజయాలను నేటి తరానికి తెలియజేప్పేందుకే రాష్ట్ర వ్యాప్తంగా జాతాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహా సభల ఉద్యమ సందేశాన్ని ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో జరిగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిని సమీకరించనున్నామని ఆయ న తెలిపారు. చారిత్రిక సభ తర్వాత కమ్యూనిస్టు పార్టీ పురోగమనం తథ్యమని కూనంనేని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ -సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కాశిబుగ్గలో మద్యం మత్తులో తల్లి చంపిన తనయుడి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కాశిబుగ్గ లోని ఓసిటి రోడ్లో రాముల వారి వీధిలో నివాసం ఉంటున్న కూరపాటి వెంకటమ్మ, భర్త పేరు: నరహరి (లేట్), వయస్సు: 65 సంవత్సరాలు, కులం: పద్మశాలి, కి ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుర్లు కాగా, అందరికీ వివాహాలు అయి ఎవరికి వారు కుటుంబాలతో జీవిస్తూ ఉన్నారు. పెద్ద కొడుకు రాజు వయసు 48 సంవత్సరాలు వృత్తి ఆటో డ్రైవర్ మద్యానికి బానిస కావడంతో గత 15 సంవత్సరాల క్రితం అతడి భార్య అతడిని వదిలి పిల్లలతో సహా వెళ్లి నెక్కొండ మండలం రెడ్లవాడలో తన తల్లిగారి ఇంటి వద్ద నివాసం ఉంటుంది. మద్యానికి బానిస అయినా సదరు రాజు ఆటో నడపగా వచ్చే డబ్బులతో నిత్యం మద్యం సేవిస్తూ వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిని అకారణంగా మద్యం మత్తులో కొట్టేవాడు. ఈ క్రమంలో నిన్నటి రోజు అనగా శుక్రవారం రాత్రి అనగా మద్యం మత్తులో ఇంటికి వచ్చి తన తల్లిని ఇష్టం వచ్చినట్లు కొట్టగా, అపస్మారక స్థితిలో తన ఇంటి ఆవరణంలో పడిపోవడంతో నిందితుడు రాజు తప్పించుకొని పారిపోయినాడు. ఈరోజు అనగా తేదీ 22 11 2025న మృతురాలి ఇంటి ప్రక్కన ఉండేవారు మృతురాలు అపస్మాకస్థితిలో ఉండడం గమనించి ఆమె చిన్న కొడుకు కూరపాటి కుమారస్వామి వయసు 42 సంవత్సరాలు కు సమాచారం అందించగా, కాశిబుగ్గలను నివాసం ఉంటున్న సదరు కుమారస్వామి వచ్చి తన తల్లిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో 108కు ఫోన్ చేసి పిలిపించగా, 108 సిబ్బంది వచ్చి మృతురాలు చనిపోయినట్లుగా నిర్ధారించారు. ఇట్టి విషయంలో మృతురాలు చిన్న కొడుకు కుమారస్వామి ఇచ్చిన దరఖాస్తు మేరకు ఇంతజార్గంజ్ జర్గంజ్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది.



# ఉద్యమాల దిశగా జర్నలిస్టు సంఘం

**టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ**

**విద్య, హెల్త్, వెల్ఫేర్, దాడుల నివారణా కమిటీలు ఎన్నిక**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధిల నవంబర్ 22:**

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ఉద్యమాలు విస్తృతం చేయనున్నట్లు టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ఐజెయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెం కటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని డిపిఆర్‌సి భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. అందుకే ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రంలోనూ ఏక కాలంలో ఆందోళనలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలం, డివిజన్ కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు హెల్త్‌కార్డులు అందచేయాలన్నారు. పోరాట బాట పడితేనే ప్రభుత్వంలో కదలిక వస్తుం దన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మైసా పాపా రావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు గోపాల్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్, హెల్త్, సెమినార్ నిర్వహణ, సంక్షేమం, దాడుల నివారణా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాప్పినేని మురారి, ఎల్‌క్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు భూపాల్, కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, యూనియన్ నగర కార్యదర్శి జనర్ధనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, సీనియర్ జర్నలిస్టులు తాళ్లూరి మురళీకృష్ణ, మ్నెహిద్దీన్, వేగినాటి మాధవరావు, పి.సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




**దాడుల నివారణ కమిటీ :**

టి.మురళీకృష్ణ కన్వీనర్‌గా, పి.నాగేశ్వరరావు, యోగి, శ్రీనివాస్, సురేష్, బాలరాజు, పప్పుల శ్రీను, శీలం శ్రీను సభ్యులుగా దాడుల నివారణ కమిటీ ఎన్నికైంది.

**హెల్త్ కమిటీ :**

వై.మాధవరావు కన్వీనర్‌గా, కె.సైదులు, సిహెచ్ శ్రీనివాస్, ఎన్.ఉపేందర్, గోపాల్, బాబూరావు, అరుణ్, నాగరాజు సభ్యులుగా హెల్త్ కమిటీ ఎన్నికైంది.

**సెమినార్ నిర్వహణా కమిటీ :**

ఎం.వేణుగోపాల్ కన్వీనర్‌గా ఎం.భూపాల్, ఏ.వెంకటేశ్వరరావు, మహేందర్, ఎస్‌కె మోహిద్దీన్,ఏలూరి వేణుగోపాల్, సత్యనారాయణ సభ్యులుగా సెమినార్ నిర్వహణా కమిటీ ఎన్నికైంది.సామినేని మురారీ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్‌గా ఎన్.వెంకట్రావ్, నామా పురుషోత్తం, ఎన్.జనార్ధనాచారి, పారావు సభ్యులుగా వేల్ఫేర్ కమిటీ ఎన్నికైంది.

# ఖమ్మం డిపో ఎదుట రూ. 2 కోట్ల స్థలానికి ఎసరు

**అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు**

**అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలిఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధిల నవంబర్ 22:**

ఆర్టీసీ కార్మికుల విరాళాలతో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రూ. రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమి ని కాపాడేందుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం వీరికి సంఘీభావంగా నిరసన పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశారు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) అజయ్ కుమార్ ఎల్ ఆర్ కే రావు సుమారు 210 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వారు ఆందోళన చేపట్టారు. ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, నాయకులు ఆర్ఎస్ రామారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, ఎన్ ఎమ్ యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు. ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక విరాళాలతో నిర్మించుకున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాలన్నారు. యూనియన్ ఆఫీస్ ను అక్రమంగా తన బంధువు బుచ్చి రామారావు పేరుతో , కోర్టు వివాదాల ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో రిజిస్టర్ చేయించుకున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ రీజినల్ కార్యదర్శిగా ఉండి అక్రమంగా ఆఫీసును తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎల్ ఆర్ కె రావు కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.



# యూనిటీ మార్చ్ కి కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్) నీలగిరి వార్త**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా దేశమంతటా భారత ప్రభుత్వం సంవత్సరం పాటు ఉత్సవాలు నిర్వహిస్తుంది.దీనిలో భాగంగా భారత ప్రభుత్వం దేశం నలుమూలల నుండి ఎంపిక చేసిన యువ ప్రతినిధులతో ఈ నెల నవంబర్ 23 నుంచి నవంబర్ 30 వరకు వారం రోజుల పాటు యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహిస్తుంది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి హుజురాబాద్ మండలం, చిన్నపాపయ్య పల్లె గ్రామానికి చెందిన యువ నాయకుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఎంపిక కావడం జరిగింది.గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి విద్యార్థి నాయకునిగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమించి, ప్రస్తుతం యువమోర్చాలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు.ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ 23 నవంబర్ న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఈ యాత్ర ప్రారంభమై నాగపూర్, ఇండోర్ మీదుగా గుజరాత్ లోని ఐక్యతా విగ్రహం(స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) వరకు వేలాదిమందితో ఐక్యతా యాత్ర ముగుస్తుందని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముక్కలుగా ఉన్న దేశాన్ని,562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని,వారి స్పూర్తితో దేశమంతా ఐక్యతగా ఉండాలని,వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు.గుజరాత్ లో జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు హాజరయ్యి ఐక్యతా సందేశాన్ని దేశప్రజలకు ఇస్తారని తెలిపారు..భారత ప్రభుత్వం తరపున కరీంనగర్ జిల్లా నుంచి యూనిటీ మార్చ్ కి ఎంపిక చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ గారికి,బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గారికి,ఇతర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.



# పంచ పరివర్తన్ తో సమాజంలో పరివర్తన

**గడప గడపకి పంచ పరివర్తన్ విషయాలు తెలియజేసేందుకే**
**ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్.. పంచ పరివర్తనతో సమాజంలో మార్పు , చైతన్యం....**
**ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి , పాక సత్యనారా యణ, డాక్టర్ రమణాచారి..**

**కరీంనగర్ ప్రతినిధి ( సతీష్)నీలగిరి వార్త**

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోహదపడతాయని , పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి , గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు ప్రపంచంలోనే అతి పెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఐదు విషయాలను పరిగణలోకి తీసుకొని ఆచరించినట్లయితే సమాజంలో మార్పు, చైతన్యం , పరివర్తన వస్తుందన్నారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంత రాయంగా హిందూ సంఘటన తో కొనసాగిస్తుందన్నారు . సంపూర్ణ సమా జాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.



# స్వామియే శరణం అయ్యప్ప.. అయ్యప్ప స్వామికి జై

**నేడే శ్రీ అయ్యప్ప స్వామి , గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా ....**
**శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి చే యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట**
**ఉదయం 10.26 నిమిషాలకు...**

**కరీంనగర్ ప్రతినిధి సతీష్ నీలగిరి వార్త**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన వేడుక కార్యక్రమాన్ని ఘనంగా , అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా , పూలు , విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల 26 నిమిషాలకు శ్రీ శ్రీ అయ్యప్పస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహెూత్సవాల్లో భాగంగా శనివారం రోజున ఉదయం 8:30 నుండి స్వస్తివాచనము, స్థాపితా దేవతా పూజలు, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవనములు, క్షీరాదివాసము, మూల మంత్ర హవనములు సాయంత్రం 4.30గంటల నుండి పంచసూక్త హవనములు , రుద్ర హవనము, ప్రధాన దేవత మంత్ర హవనములు, మహాస్నపన ము, ధ్యానాది వాస, శయ్యాదివాస, పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కళ్యాన్యాసములు, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అల్పాహార, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. వేద మూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామిల మార్గనిర్దేశంలో, పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకల్లో ,సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు సకుటుంబ సమేతంగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామివారి దివ్యకృప, ఆశీస్సులు పొంది, ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.



# మద్యం మత్తులో పోలీస్ స్టేషన్లో హంగామా

## ఏడుగురిపై కేసు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆంధ్ర నుంచి వచ్చిన పోలీసులపై దాడికి యత్నించిన ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన రామారెడ్డిలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.బాధిత మహిళ, పోలీసుల కథనం ప్రకారం..రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన రమేష్ బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. అతడు దుబాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతానికి చెందిన బూసి బేబీ అనే యువతితో ప్రేమలో పడ్డాడు.అనంతరం తనను లోబర్చుకుని సుమారు రూ.12 లక్షలు, 8 తులాల బంగారాన్ని రమేష్ కాజేశాడని బాధితురాలు ఆరోపించింది. తనను మోసం చేసి పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామానికి చెందిన మరో యువతితో వివాహం చేసుకున్నట్లుగా ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆంధ్రలోని భీమవరంలో రమేష్?పై కేసు నమోదైంది.బాధితురాలు ఫిర్యాదు మేరకు భీమవరం రూరల్ ఎస్సై వీర్రాజుతో పాటు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో మద్దికుంట గ్రామానికి మఫ్టీలో వచ్చారు. వారిని చూసిన రమేష్? “మీరు పోలీసులు కారని” దాడికి పాల్పడ్డాడు. రమేష్? బంధువుల సైతం పోలీసులపైకి దాడికి దిగారు. వెంటనే భీమవరం పోలీసులు స్థానిక రామారెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని పోలీస్? స్టేషన్?కు తరలించారు.మద్యంమత్తులో ఉన్న రమేష్, అతని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కలిసి పోలీస్ స్టేషన్?లో హంగామా చేశారని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా విధులు ఉన్న పోలీసులపై దాడికి రమేష్ కుటుంబ సభ్యులు యత్నించారు. దీంతో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన రమేష్?తో పాటు మరో ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు రామారెడ్డి పోలీసులు తెలిపారు.



# డీసీసీ అధ్యక్షునిగా ఏలే మల్లికార్జున్ ఉత్తర్వులు జారీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ ను నియమిస్తూ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం 28 మంది పోటీ పడగా ఏఐసీసీ అధిష్టానం మాత్రం మల్లికార్జున వైపే మొగ్గు చూపి అతనిని అధ్యక్షుడిగా ప్రకటించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మారుమూల మండలమైన నిజాం సాగర్ కు చెందిన యువ నాయకుడు ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు గల వ్యక్తిగా, అందరితో కలుపుగోలుగా ఉండడంతో అతనికి ఈ పదవి వరించినట్లుగా తెలుస్తోంది. ప్రస్థా నం ఇలా.. డీసీసీ అధ్యక్షులుగా నియామకమైన ఏలే మల్లికార్జున్ ప్రస్థానం ఇలా కొనసాగింది. వైయస్సార్ ప్రభుత్వ హయాంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, నిజాంసాగర్ మండల వైస్ ఎంపీపీగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఆయన అంచెలంచెలుగా జిల్లా స్థాయికి ఎదగడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేల సహకారంతోనే.. జిల్లా మారుమూల ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గానికి ఈసారి ఎలాగైనా డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాల్సిందేనని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావులు హైకమాండ్ పై తీవ్ర ఒత్తిడి చేయడంతో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, యువ నాయకుడైన ఏలే మల్లికార్జున్ కు అధ్యక్ష పదవిని ఇస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ నాయకుల సంబరాలు.. డీసీసీ అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ నియామకమైనట్లుగా తెలియగానే జుక్కల్ నియోజకవర్గం తో పాటు నిజాంసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు, యువకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.



# నిబద్ధతతో నిలబడిన నాయకుడు ఆగయ్య

**కొత్త అనిల్ కుమార్ మాజీ సంయుక్త కార్యదర్శి.**

**కరీంనగర్ ప్రతినిధి సతీష్ నీలగిరి వార్త**

కరీంనగర్ గుత్తేదార్లకు పెద్ద దిక్కుగా ఉండి ఎంతో కాలంగా పోరాడి ఇటీవల ఆకస్మికంగా మరణించిన సీనియర్ గుత్తేదారు కల్యాడపు ఆగయ్య సంస్మరణ సమావేశంలో పలువురు గుత్తేదార్లు ఆగయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. నగరపాలక సంస్థ కాంట్రాక్టర్ల సంఘం కన్వీనర్ దుగ్గు మహేందర్ సమన్వయంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో గుత్తేదారు కొత్త అనిల్ కుమార్ మాట్లాడుతూ “గత మూడు దశాబ్దాలుగా ఆగయ్య గారు ఎన్నో విశిష్టమైన సేవలు చేశారు. ఏ పాలక వర్గమైనా,అధికారులు ఎవరైనా సరే కాంట్రాక్టర్లకు ఇబ్బందులు కలిగినప్పుడు వారిని సునాయసంగా ఎదురించిన దీశాలి ఆగయ్య అని నిబద్ధతతో 40 ఏళ్లుగా ఒకే పార్టీలో కొనసాగిన నిబద్ధతతో నిలబడిన నాయకుడు ఆగయ్య . వారికున్న పరిచయాలను పోరాట పటిమను గుత్తేదార్ల సంఘానికి ఎంతగానో అందించి కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించారని. వారు లేకపోవడంతో గుత్తేదార్లు ఒక బలమైన గళాన్ని కోల్పోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తేదారులు గొల్లపల్లి శ్రీనివాస్,బొమ్మరాతి రామచంద్రం, తిరుమణిరాజేశం,చిందం మోహన్, సయ్యద్ అహ్మద్, బొమ్మరాతి సాయి కృష్ణచిందం శ్రీనివాస్,వజీర్, ఓర్సు రమేష్ లు పాల్గొన్నారు.



# జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ జిల్లా చైర్మన్ ,డైరెక్టర్లు కాదు,చీఫ్ ప్రమోటర్స్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ప్రభుత్వ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ మహాసభలో చీఫ్ ప్రమోటర్ ప్రమోటర్లుగా 12 మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కానీ వీరు చైర్మన్, డైరెక్టర్లు అని ప్రెస్ ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా పబ్లిసిటీ చేసుకోవడం జరిగినది. ఆ రోజు ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులకు తాత్కాలిక(అడహక్) కమిటీ అని, డిసెంబర్ 2025లో పూర్తిస్థాయి ఎన్నికలు నిర్వహిస్తామని జిల్లా అధికారులు స్పష్టంగా వివరించడం జరిగినది. కానీ దానికి బదులుగా మేము చైర్మన్, డైరెక్టర్ అని అసత్య, తప్పుడు ప్రచారం చేసుకోవడం వలన గ్రామాల అధ్యక్షులంతా అయోమయంలో పడుతున్నారు.ఇట్టి విషయమై జిల్లా అధికారులు స్పష్టమైన వివరణ ప్రెస్ ద్వారా జిల్లా సభ్యులందరికి తెలియపరచవలసిందిగా కోరుచున్నాము. కార్యక్రమంలో బండి మల్లయ్య యాదవ్ జిల్లా అధ్యక్షులు. సందబోయిన ప్రసాద్ యాదవ్, బోయిని పోచమల్లు యాదవ్, శంకర్ యాదవ్, పరశురాముల యాదవ్, నాగరాజు యాదవ్, మరియు ఇతర సహకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.



# వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల మొక్కుబడి సేవలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల మొక్కుబడి సేవలు ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి నిర్వహించ బడుతున్నాయి ఆది సోమవారం వంటి భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజులలో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడతాయి. అలాగే భక్తుల సౌకర్యార్థం నిత్య అన్నదాన సత్రం పైభాగంలో ఉన్న నిత్య కళ్యాణ మండపంలో నిర్వహించబడుతుంది. భక్తులు ఈ సేవలను వినియోగించుకుని స్వామివారి సేవలు చెల్లించుకోవచ్చు ఇక భీమేశ్వర ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సహిత అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులపై ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు ఈ సేవలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ అర్చకులు వేద పండితులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పద్మశాలి సేవ సంస్థన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబంనికి 11000 నగదు 25 కిలోల బియ్యం వితరణ

**పద్మశాలి సేవ సంస్థన్ అధ్యక్షులు గేంట్యాల రమేష్ కార్యవర్గం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మార్కండేయ నగర్ కాలనీ లో నిరుపేద కుటుంబనికి చెందిన సుంకి రవి ఇటీవల మృతి చెందినాడు నిరుపేద కుటుంబం వలన రవి భార్య సునీత కొడుకులు మనోజ్ వంశీ లకు వేములవాడ పద్మశాలి సేవ సంస్థన్ ఆధ్వర్యం లో 11000 రూపాయలు మరియు 25 కిలోల బియ్యం వితరణ చేయడం జరిగింది సేవ సంస్థన్ అధ్యక్ష సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం అందించుటకు పద్మశాలి సేవ సంస్థన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గేంట్యాల రమేష్ సేవ సంస్థన్ వ్యవస్థాపకులు వేముల శ్రీనివాస్ మద్దిరాల నరేష్ వాసం రమేష్ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల బాలరాజు క్యాషియర్ వేముల గంగాధర్ ప్రచార కార్యదర్శి చిలుక దేవదాస్ డైరెక్టర్ సురేందర్ సేవ సంస్థ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత - సిపి అంబర్ కిషోర్ ఝూ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లాలోని వేంపల్లి, ముల్కల, గుడిపేట వద్ద వంతెన, మలుపు ప్రాంతాల్లో ఉన్నత స్థాయి అధికారులు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులతో కలిసి పర్యటించి గతంలో ప్రమాదాలకు కేంద్రమైన బ్లాక్ స్పాట్ లను స్వయంగా పరిశీలించారు. ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. బ్లాక్ స్పాట్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్టిక్స్, వేగ నియంత్రణ సూచికలు, రాంగ్ రూట్లో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అతి వేగంతో బాధ్యతరహిత్య ప్రయాణాల వల్ల జరిగే ప్రమాదాల కారణంగా కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతి వేగం, రాంగ్ రూట్ ప్రయాణాలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మంచు తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణం అని వాహనదారులు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, మంచిర్యాల ఏ.సీ.పీ ప్రకాష్, సీ.ఐ అశోక్ కుమార్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి ఏరియాను సందర్శించిన డైరెక్టర్ ఎం.తిరుమలరావు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాను డైరెక్టర్ ఎం. తిరుమల్ రావు సందర్శించారు. శనివారం ఉదయం కే.కే ఓ.సి పి.ఓ.బి ప్లాంట్, 28 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ మరియు పి.ఓ.బి స్టోరేజ్ యార్డ్ ను సందర్శించి అక్కడి పని విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన రక్షణ జాగ్రత్తలను పని విధానాన్ని మెరుగుపరుచుకోవడం పై డైరెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేశారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం రాధాకృష్ణ సహా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.లలితేంద్ర ప్రసాద్, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి ఝూ, ఎస్ టి.పి.పి ఏ.జి.ఎం ఎస్.శ్రీనివాస్, కే.కే ఓ.సి మేనేజర్ రామరాజు, డి.వై.ఎస్.ఈ ఈ అండ్ ఎం.నరేష్ పాల్గొన్నారు.



## డాక్టర్ శ్రావణికరెడ్డి నీ సన్మానించిన కామారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డు 2025 గ్రహీత డాక్టర్ శ్రావణికరెడ్డి నీ సన్మానించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిప్రతి సంవత్సరం ప్రకటించే తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డు 2025కు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్, మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ శ్రావణికరెడ్డి ఎంపికయ్యారు. హైదరాబాద్ హైటెక్ సిటీలో బుధవారం జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో రిటైర్డ్ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. డాక్టర్ శ్రావణికరెడ్డి నీ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించడం జరిగింది.

## డాకారులకు నిలయం కోల్ బెల్ట్ - ఎస్సై రాజశేఖర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కేంద్రంలోని సింగరేణి పాఠశాల మైదానంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఫ్రెండ్ షిప్ కప్ సీజన్ క్రికెట్ టోర్నీ శనివారం ముగిసింది. క్రికెట్ టోర్నమెంట్ లో కాంగ్రెస్ యువ నేత సజ్జు జట్టు, వండర్ స్టోన్స్ జట్టు ఫైనల్ కీ చేరుకోగా సజ్జు జట్టు 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై రాజశేఖర్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతు క్రీడల వలన యువత చెడు మార్గంలో వెళ్ళకుండా యువతను క్రీడల వైపు దృష్టి మళ్లించడం కోసం క్రీడలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. క్రీడల వైపు యువతను ప్రోత్సహిస్తున్న ఆర్గనైజర్స్ తిరుపతి రెడ్డిని శాలువాతో సత్కరించి సన్మానించారు. సజ్జు సహా ఇతర క్రీడాకారులను అభినదించి సన్మానించారు.



# స్త్రీ నిధి ద్వారా ఋణ సహాయం

**ఎలక్ట్రిక్ ఆటోలు, బైకులు లబ్ధిదారులకు అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆవరణలో స్త్రీ నిధి ద్వారా ఋణ సహాయం కింద ఎలక్ట్రికల్ ఆటోలు, బైకులను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ లబ్దిదారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీనిధి తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో కొనసాగుతున్న అత్యున్నత సహకార క్రెడిట్ సొసైటీ, జిల్లాలోని మహిళా స్వయం సహాయక బృందాలకు రుణాలను అందిస్తూ, పేదరిక నిర్మూలనలో ముఖ్యపాత్ర పోసిస్తోందన్నారు .సహకార సంఘాల కింద నమోదైన స్త్రీనిధి, బ్యాంకింగ్ రంగంలోని క్రెడిట్ ను సమర్థంగా భర్తీ చేస్తూ, మహిళల జీవనోపాధి అభివృద్ధికి వివిధ ఆదాయ కార్యక్రమాలకు ఆర్థిక మద్దతు అందిస్తోందన్నారు . ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని కామారెడ్డి, లింగంపేట్, రాజంపేట, దోమకొండ, బిక్నూర్ మండలాలకు చెందిన మొత్తం 11 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయల స్త్రీనిధి బ్యాంకు ఆర్థిక సహకారంతో 2 ఎలక్ట్రిక్ ఆటోలు, 9 ఎలక్ట్రిక్ బైకులు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో స్త్రీ నిధి బ్యాంకు అందిస్తున్న ఈ సహాయం కీలక పాత్ర పోషిస్తోందని ఈ వాహనాల



పంపిణీ తో గ్రామీణమహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వారిలో ఆర్థిక స్థిరత్వం సాధనకు మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి , స్త్రీనిధి జెడ్ ఎమ్ రవికుమార్ , స్త్రీనిధి ఆర్ ఏం కిరణ్ , అలాగే డిపిఎంలు, ఏపిఎంలు, సీసీలు, వివోఏలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం కు ప్రజావ్యతిరేక ధర్నాలు

**26వ తేదీనధర్నాలు జయప్రదం చేయండి బుర్రి ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు**

**కరీంనగర్ ప్రతినిధి**

**( సతీష్) నీలగిరి వార్త**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగిన సంఘము ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికుల పనిగంటలు పెంచి శ్రమ దోపిడీ చేయడం కోసం కుట్ర పన్నింది అన్నారు. అదేవిధంగా దేశ సంపద ను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి తమ అధికారాన్ని అంతా వినియోగిస్తుందని అన్నారు. అమెరికా సామ్రాజ్య వాదానికి తలలొగ్గి మన దేశంలోని రైతాంగానికి నష్టం చేకూర్చే విధంగా అమెరికా నుండి దిగుమతులపైన 12 శాతం సుంకాన్ని తగ్గించిందని, ఇది వ్యవసాయ రంగాన్ని మొత్తం సంక్షోభములోకి నెట్టే ప్రమాదం ఉంది. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా వ్యవసాయ రంగానికి ఉన్న ఇన్పుట్ సబ్సిడీ మొత్తం తగ్గించి, కార్పోరేట్ సంస్థలకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పేందుకు రంగం సిద్ధం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా వామపక్షాలు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి కార్మికులకు ఉపాధి దెబ్బతీసేందుకు బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.7 కోట్ల మంది ప్రజల జాబు కార్డులను తొలగించింది. పది సంవత్సరాల కాలంలో ఉపాధిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధుల్ని కోతలు విధిస్తూ వస్తుంది. ఆన్లైన్ ఫోటోల పేరుతో, కేవైసీ




పేరుతో, ఆధార్ కార్డు లింక్ లేదన్న సాకులు చెప్పి 27 లక్షల జాబు కార్డ్ లను తొలగించింది. దీని ద్వారా ఉపాధి లేక పేద ప్రజలు రోడ్డున పడ్డారు. అందుకే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం ,వ్యవసాయ కూలీలు కలిసి ఐక్యంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమరశీల పోరాటాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే నెల 26వ తేదీన జరగబోయే కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నాలకు వేల సంఖ్యలో ప్రజానీకం హాజరై బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలను తెప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్ ,వడ్ల రాజు జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ కమిటీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 24 మందికి జైలు శిక్షలు జరిమానా 63 మందికి జరిమానాలు

**మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.వేములవాడ పట్టణ ఇన్సెక్టర్ వీరప్రసాద్.**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 87 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 24 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,63 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు

**జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.**

1.20 మందికి ఒక్కొక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,5,000/- రూపాయలు జరిమానా. 2.ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,3000 రూపాయల జరిమాన.. 3.ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,3500/- రూపాయల జరిమన..
4. ఇద్దరికి 05 రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా.
5.61 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన. 6.ఇద్దరిలో ఒక్క ఒక్కరికి 3500/- జరిమానా.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన



తనిఖీలు నిర్వహిం చాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగు తుందని అన్నారు.మద్యం సేవించి వాహ నాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకా శలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు ఇచట ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ మాఫియా..?

**ప్రతి హాస్పిటల్ కు రాజకీయ అండదండలు...మందుల చీటీలు అడ్డగోలు రాతలు.. ఆస్పత్రి షాపులో ఎం ఆర్ పి ధరలు...ఆపరేషన్ పేరిట లక్షల్లో దోపిడి.**

**కరీంనగర్ ప్రతినిధి**

**( సతీష్) నీలగిరి వార్త:**

కరీంనగర నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీలో మెడికల్ చాలాభయంకరంగా ఉంది. , రక్త ,మూత్రపరీక్షల తోనే రోగి జేబులు ఖాళీ..యాజమాన్యాలు అడ్డగోలు మందులతో రోగిని నిలువు దోపిడి చేస్తున్నారు. వైద్యుడు చెప్పినట్లు మందులు తీసుకోకపోతే రోగం నయం కాదని భయం తో రోగులు గత్యంతరం లేక రోగి మందులు కొనుక్కోవాల్సి వస్తుంది. మందులు అడ్డగోలు రాతలు రోగికి రోతపుట్టిస్తున్నాయి.. యాంటీబెటిక్ మందులు ఎం ఆర్ పి రేట్లు ఉంటాయి మందులలో 30 శాతం నుండి 60 శాతంవరకు లాభాలు మెడికల్ యజమానులకు వస్తాయి. మెడికల్ షాపులలో నేరుగా మందుల కంపెనీలు తమ మెడికల్ ఎగ్జిక్యూట్లతో హెూల్సేల్ గా సరఫరా చేస్తున్నారు. కరీంనగర్ నియోజకవర్గం లో కార్పొరేట్ ఆసుపత్రిలో ఇటీవల మెడికల్ మాఫీగా మారింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అడ్మిట్ అయితే ఇక అంతే సంగతి ఆసుపత్రిలో రోగి నార్మల్గా ఉన్నా కూడా రోగిని ఐసిఓలో బెడ్ మీద పండబెడుతున్నారు. ఉద యం ,సాయంత్రం తేడా లేకుండా మందుల చీటీలు రాస్తూనే ఉంటారు రోగి కూడా ప్రాణం కాపాడుకోవడానికి మందులు కొనాల్సి వస్తుంది. ప్రజలు భయాందోళనలో ఉన్నారు. కరీంనగర్లో ప్రైవేట్ ఆసుపత్రులు 400 పైన ఉన్నాయి కొన్ని హాస్పిటల్ వైద్యం ఎంత చేయాలో అంతే చేస్తూ పేద ప్రజల ఆదర అభిమానులు పొందుతూ నడిపిస్తున్నారు. కానీ కొందరు బిజినెస్ పరంగా సంపాదించుకోవాలని ప్రజల పీడిస్తున్నారు. కొందరు డాక్టర్లు ఉచితంగా ఓపి చూస్తున్నారు. తక్కువ మందులతో పంపిస్తున్నారు కానీ కొన్ని హాస్పిటల్లో బిజినెస్ మైండ్ తో రోగులతో ఆటలాడుతున్నారు టెస్టుల పేరుతో లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. అడ్మిట్ చేయడం కొద్ది రోజులుఉంచక ోవటం అత్యవసర నిమిత్తం వేరే హాస్పిటల్ కు పంపియటం జరుగుతుంది. కొన్ని హాస్పిటల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరే కంగా నడుస్తున్నాయి ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు ప్రతి హాస్పి టలకు రాజకీయ నాయకుల అండదండలతో నడు స్తున్నాయి అధికారులు కూడా చూసి చూడనట్లు వేవరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే విద్యా వైద్యం ఫ్రీ ఇవ్వాలని పేద మధ్యతరగతి ప్రజలు కోరుతున్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో ఎలాంటి సౌకర్యం లేక ఇబ్బందికరంగా ఉంది అని అక్కడున్న వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రిలకు రెఫర్ చేయడం అందులో వచ్చే కమిషన్లు తీసుకోవడం జరుగుతుంది.ప్రభుత్వ సంబ



ంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.. డ్రగ్ కంట్రోల్ అధికారులు వసూలు చేస్తూ గతంలో ఏసీబి అధికారులకు చిక్కటం.. ఇప్పుడున్న అధికారులు కూడా ఎలాంటి తనిఖీలు చేయలేకపోతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# జనవాసాలలో వైన్స్ వద్దని దోమకొండ మహిళల తీవ్ర ఆగ్రహం

**డబ్బులు తీసుకుని మద్యం వ్యాపారులకు అనుకూలంగా**

**అధికారులు వైన్స్ రద్దు చేసే వరకు ఊరుకునేది లేదుఅభ్యంతరం వ్యక్తం చేస్తున్న వైన్స్ కు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి**

**వైన్స్ రద్దు చేసే వరకు పోరాటం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పాత తాలూకా కేంద్రమైన దోమకొండలో జనావాసాల మధ్య వైన్స్ దుకాణలు నెలకొల్పవద్దని మహిళలు పట్టణ ప్రజలు అన్ని వర్గాల ప్రజలు కోరుతున్న ప్రభుత్వ అధికారులు మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకొని వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దోమకొండ కు కేటాయించిన వైన్స్ దుకాణాలను బీబీపేట రోడ్డులోని జనావాసాల నుండి దూరంగా నెలకొల్పే వరకు ఊరుకునేది లేదని పోరాటం చేస్తామని దోమకొండ మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. గత వారం రోజులుగా దోమకొండ యువత, మహిళలు పట్టణ ప్రజలు జనావాసాల మధ్య వైన్స్ వద్దని కోరుతు ఎక్సైజ్ అధికారులు ఇతర శాఖల అధికారులకు డిమాండ్ చేస్తున్నారు.

మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకొని ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని దోమకొండ మహిళలు యువత ఆరోపించారు. ఎక్సైజ్ సీఐ, దోమకొండ పోలీస్, గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులకు జనావాసాల మధ్య వైన్స్ ఏర్పాటు చేయవద్దని వినతి పత్రాలు సమర్పించారు. కామారెడ్డి ప్రజావాణిలో కూడా దోమకొండలో జనావాసాల మద్యం దుకాణాలు వద్దని వినతి పత్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి కూడా జనావాసాల మధ్య వైన్స్ వద్దని విన్నవించారు. ఎక్సైజ్ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా వైన్స్ దుకాణలు ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. డబ్బులు తీసుకుని మద్యం వ్యాపారులకు అనుకూలంగా దోమకొండ



అధికారులునిర్ణయాలు తీసుకుంటున్నారని దోమకొండ మహిళలు యువత అన్ని వర్గాల ప్రజలు ఆరోపించారు. జనావాసాల మధ్య కాకుండా పట్టణానికి దూరంగా వైన్స్ దుకాణలు ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామని మహిళలు యువత భీష్మించుకున్నారు. ఎంతవరకైనా పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు. బస్టాప్ ఉండడం, మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరించడం, స్కూలుకు వెళ్లే పిల్లలకు ఇబ్బందులు కలిగించడం, అన్ని రకాల అసౌకర్యాలు వైన్స్ ద్వారా ఏర్పడుతున్నాయని మహిళలు ఆరోపించారు. దోమకొండ జనావాసాలలో మహిళలు స్కూల్ పిల్లలు బస్సు ప్రయాణికులు మద్యం దుకాణాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకుని ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని దోమకొండ మహిళలు ఆరోపించారు.పట్టణం బయట, జనావాసులకు దూరంగా దోమకొండ వైన్స్ ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో మహిళలు యువత ప్రజలు కోరుతున్నారు. వైన్స్ ను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# అభివృద్ధి పేరుతో ప్రజలను భయాందోళన గురి చేస్తే సహించేది లేదు

**నిర్వాసితులను గుర్తించకుండానే రోడ్డును ఆక్రమిస్తారా....?**

**గతంలోనూ ప్రధాన రహదారి విస్తరణలో నిర్వాసితులకు అన్యాయమే**

**మళ్లీ ఇదే తరహాలో పాత ఆంధ్ర బ్యాంక్ రహదారి నిర్వాసితులకు అన్యాయం చేస్తే ఊరుకోం....బిఆర్ఎస్ పార్టీ**

**వేములవాడ నియోజ కవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసిం హారావు**

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి ని ఎవరు అడ్డుకోవడం లేదని స్వాగతిస్తున్నప్పటికీ ప్రభుత్వ పనితీరుపైనే ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు రాజన్న ఆలయంలో చేస్తున్న అభివృద్ధి ఇప్పటికీ రహస్యంగా ఉంచడమే కాకుండా కనీసం స్థానిక పట్టణ వాసులకు కూడా వెల్లడించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి ఎప్పటిలోగా పూర్తి చేస్తామని చెప్పకుండానే రాజన్న ఆలయాన్ని మూసివేశారు. దీంతో ఇప్పటికే వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి వ్యాపారం నడుస్తుందో నడవదు తెలియని పరిస్థితులలో అనేక చిరు వ్యాపారులు భయాందోళన మధ్య బ్రతుకుతున్నారు.అభివృద్ధి జరిగితే వ్యాపారం వృద్ధి చెందుతుంది అన్న ఆశ కూడా లేకుండా ఉంది ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు...అభివృద్ధి పేరుతో ఎవరిపై విరుచుకుపడతారు అని నిత్యం భయాందోళన మధ్య రాజన్న ఆలయ పరిసరాల్లో ఉన్న కుటుంబాలు బిక్కుబిక్కుమంటున్నాయి ప్రధాన రహదారిని విస్తరిస్తామని గొప్పలు చెప్పి... చివరికి వారికి కనీస పరిహార విషయంలోనూ న్యాయం చేయకుండానే బలవంతంగా కూల్చి వేశారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయించినట్టు... ఇచ్చిన పరిహారం మీద కోర్టుకు వెళ్ళమని మాత్రం ఉచిత సలహా ఇచ్చారు...ఇప్పుడు మళ్లీ పాత ఆంధ్ర బ్యాంక్ రహదారిని ఆలయ విస్తరణ కోసం ఆక్రమిస్తున్నారు.ఈ దక్షిణ ప్రధాన రహదారిలో ఉన్న ఇండ్లు, దుకాణాల యజమానులు ఇప్పటికే గుండె పట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారు పరిహారం నిర్ణయించకుండా, ఎక్కడి దాకా తీసుకుంటారు నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇస్తానుసారంగా వివరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికే తీవ్ర విరుద్ధం..ఎంతవరకు తీసుకుంటారు... పరిహారం ఎంత ఇస్తారో ప్రజలను మెప్పించాకే పనులు చేపట్టక ప్రధాన రహదారి లాగా అధికారంలో ఉన్నామని లాక్కుంటామని ప్రభుత్వం చూస్తే ఈ తప్పనిసరిగా బిఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉండి ప్రతిఘటిస్తాం ఇప్పటికైనా ప్రజలకు చేసే పనులు... చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించి మెప్పించి ఒప్పించి పనులు చేసుకోవాలి ప్రజలు హర్షించే స్థాయిలో అభివృద్ధి పనులు



జరగాలి బెదిరింపుతో చేస్తే ప్రజా మూల్యం చెల్లించుకుంటారు గతంలో మా ప్రభుత్వం సేకరించిన భూముల విషయంలో ఎక్కడా కూడా ప్రజలను ఇబ్బంది పెట్టలేదు మేము సేకరించిన 35 ఎకరాల్లోనే మీరు అభివృద్ధి పనులు చేస్తున్నారు ప్రజలకు జవాబుదారీగా ఉండి అభివృద్ధి పనులను వివరించి మీ చిత్తశుద్ధి ప్రకటించుకోండి అని తెలిపారు

# ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో వాట్సాప్ నెంబరు - చైర్మన్ బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి విశేష స్పందన. సింగరేణిలో కార్మికులు, కార్మిక కుటుంబాల సమస్యలపై, సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించారు. రెండు గంటలకు మించి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాల నుంచి 40 మంది కార్మికులు ఫోన్ చేసి వివిధ అంశాల పై సి అండ్ ఎండీతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీ ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతు సింగరేణి కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి వీలుగా త్వరలో ఒక వాట్సాప్ నెంబరును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేయడానికి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సమయంలో అనుమతుల జారీ వేగంగా జరిగేలా, వైద్య సేవల విషయంలో ఆలస్యం కాకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్లో కార్పోరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నామని తద్వారా సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబోతున్నట్లు స్పష్టం చేశారు. రామగుండం ఏరియాలో క్యాథ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి స్థానికంగా కార్పోరేట్ వైద్య సేవలను అందించనున్నట్లు, త్వరలోనే దీన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు. భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యల పై పలువురు ఉద్యోగులు ఇచ్చిన సూచనలు బాగున్నాయని, వీటిపై సత్వరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. ఈ.పీ ఫిట్టర్లకు పదోన్నతుల అంశంపైన సంబంధిత అధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఉద్యోగుల క్వార్టర్లలో సౌకర్యాల పెంపుదలకు సివిల్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. మెడికల్ బోర్డును ఈ నెలలో నిర్వహిస్తామని ప్రకటించారు. గైర్హాజరీలు చేసే ఉద్యోగులకు తోటి ఉద్యోగులుగా కౌన్సిలింగ్ ఇవ్వాలని తనకు ఫోన్ చేసిన



కార్మికులకు సీఎండీ సూచించారు. సీఎండీతో మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీ.ఎం కో ఆర్డినేషన్ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ కార్మిక సంఘాలు ధర్నా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ, భారత ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలులోనికి తీసుకురావడం భారత కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టటమేనని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నంబూరు శ్రీమన్నారాయణ అన్నారు. కార్మిక హక్కుల హరించే నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య కొవ్వూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వూరు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించి కొవ్వూరు సహాయ కార్మిక శాఖ కమిషనర్ బులి రాణి కి వినతిపత్రం అందజేశారు నంబూరు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించటం అప్రజాస్వామికమని విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ కార్పొరేట్లకు ఊడిగం చేయడానికే భారత పాలకులు తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి నాగేశ్వరరావు మాట్లాడుతూ లేబర్ కోర్టులను రద్దు చేయకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు .ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) నాయకురాలు ఈమని మల్లిక మాట్లాడుతూ కార్మికులను, మహిళలను 12 గంటలు పని చేయించడం అంటే వారిని శారీరకంగా మానసికంగా హింసించటమేనని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలోఐఎఫ్ టి యు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం మంగతాయారు, రొంగల హరీష్, ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పద్దాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సింగంశెట్టి శ్రీనివాస్, ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# న్యాయ సేవల బలోపేతానికి అవసరమైన వసతులు కల్పిస్తాం

**అదనపు కోర్టు భవనాలతో కేసుల పరిష్కారం వేగవంతం.**

**న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు**

**మార్కాపురం నవంబర్ 22**

**నీలగిరి వార్తా ప్రతినిధి.**



మార్కాపురం, న్యాయస్థానాల్లో ప్రజలకు సులభతరంగా సేవలు అందించేందుకు అవసర మైన సౌకర్యాలను సమృద్ధిగా కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు పరిపాలన న్యా యమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తెలిపారు. మార్కాపురం కోర్టు భవనాల సముదాయంలో నిర్మించిన 6వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి భవనాలను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ శనివారం వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడిన నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, న్యాయ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన భవనాలు, న్యాయమూర్తుల నివాస గృహాలను నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలన్న డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని కోర్టు భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు.మరో ముఖ్య అతిథి హైకోర్టు న్యాయమూర్తి జి. రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, మార్కాపురంలో తక్కువ కాలంలో కోర్టు భవనాలు పూర్తవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా న్యాయం అందించేందుకు భవనాల నిర్మాణం అత్యంత అవసరమని అన్నారు.హైకోర్టు న్యాయమూర్తి డా. వై. లక్ష్మణరావు మాట్లాడుతూ, కొత్తగా రెండు కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజల ముంగిట న్యాయం మరింత చేరువైనట్లు ఉందని చెప్పారు. పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు.జిల్లా కలెక్టర్ వి. రాజాబాబు మాట్లాడుతూ, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తరువాత ప్రకాశం జిల్లా అతిపెద్ద జిల్లాగా మారిందని, భూమి సమస్యలకు సంబంధించిన కేసులు అధికంగా కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. అదనపు కోర్టు భవనాల వల్ల కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతీ, అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజా వెంకటాద్రి, న్యాయవాదులు, న్యాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా

**సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులకు**

**చల్మెడ సహకారంతో వేములవాడ నియోజకవర్గంలోని పలు మండలాలలో400 దుప్పట్ల పంపిణీ కార్యక్రమం.**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ప్రభుత్వ వసతి సంక్షేమ గృహాలలో ఉండి చదువుకుంటున్న పేద విద్యార్థులకు తమ వంతు సహాయంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ సాధ్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆలోచన మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో పేద విద్యార్థులకు చలికాలం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ తరఫున చేపట్టారు. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ పట్టణంలోని బీసీ ఎస్సీ బాలుర, బాలికల వసతి సంక్షేమ గృహాలకు, అలాగే కోనరావుపేట మండలంలోని ధర్మారంలో గల బాలుర వసతి సంక్షేమ గృహానికి, చందుర్తి మండల కేంద్రంలో గల బాలుర వసతి సంక్షేమగృహానికి, రుద్రంగి బాలుర మండల కేంద్రంలో గల వసతి సంక్షే గృహానికి దాదాపు 400 పైగా దుప్పట్లను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు గారి సహకారంతో విద్యార్థులకు విద్యార్థి విభాగం నాయకులతో కలిసి, మండల అధ్యక్షులు నాయకులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

# సింగరేణి అధికారికి అటవీశాఖ నోటీస్..

మందమర్రి ఏరియాలోని ఆర్.కే.3 ఫిల్టర్ బెడ్ గోదావరి నీటి ఛాంబర్ ఆవరణలో చెట్ల నరికివేత పై అటవీశాఖ అధికారులు స్పందించారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయి అని అటవీశాఖ అనుమతులు లేకుండా సుమారు నలుబై చెట్ల కొట్టివేసి రహస్యంగా అమ్ముకోవడం జరిగింది. రెండు నెలల క్రితం జరిగిన ఈ అనైతిక అవినీతి చర్యను అడ్డుపెట్టుకుని సింగరేణి సంస్థ అధికారులను ఉద్యోగులను బురిడి కొట్టిస్తున్నారు సొంత సంస్థకు చెందిన కొందరు వ్యక్తులు. వైట్ కలర్ నేతలను యూనియన్ నాయకులను మించి సింగరేణి సంస్థను శాసిస్తు అనేక అక్రమాలకు పాల్పడుతూ ప్రతికూల వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని బ్లాక్ మెయిల్ రాజకీయాలతో రాజసం ప్రదర్శించడం వారికి ఆనవాయితీగా మారింది. సివిల్ డిపార్ట్మెంట్ అధికారి రామును లక్ష్యంగా చేసుకొని చెట్ల నరికివేత విషయం రహస్య ఒప్పందంతో కార్యాలయంలో కుర్చీల క్రీడకు తెరలేపారు ఆ ఘనులు. విషయం కార్పొరేట్ స్థాయికి వెళ్లడంతో డిపార్ట్మెంట్ లో బదిలీల పేరుతో బంతి ఆట మొదలైంది. చెట్లు నరికివేత ఘటన నీలగిరి వార్త ప్రచురించడంతో స్పందించిన అటవీశాఖ రేంజ్ అధికారి రత్నాకర్ సిబ్బందితో ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో పంచనామా చేసి వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత సివిల్ డిపార్ట్మెంట్ అధికారులను జిల్లా అటవీశాఖ కార్యాలయానికి రావాలని ఆదేశించడం సదరు ఉద్యోగులు అందుబాటులో లేమని చెప్పడంతో ఏరియా అధికారికి నోటీస్ పంపినట్లు సమాచారం.

# మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో పర్యటించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా నిజాంబాద్ జిల్లా సిరికొండ మండలం పాకాల గ్రామాన్ని సందర్శించారు. పర్వతారోహకురాలు మాలవత్ పూర్ణ తండ్రి మాలవత్ దేవిదాస్ ఇటీవల మరణించటంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపాతి రెడ్డి ఆమె వెంట ఉన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలావత్ పూర్ణ ఇంటర్ పేద కుటుంబమని కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఉన్నత శిఖరాలకు ఎదిగిన కుటుంబమని ఆ కుటుంబంలో మలవత్పూర్ణ తండ్రి మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది అన్నారు. మల్లావాత్ పూర్ణకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండదండలుగా నిలుస్తుందని అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి సీతక్క ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆమె వెంట అధికారులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సీతారా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మలకపల్లి గ్రామంలో గ్రామ సభ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం లో స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభ సర్పంచ్ రాపాక రాజేశ్వరి అధ్య క్షతన జరిగింది. సమిత్వా సర్వే లో గుర్తించిన ఇళ్ల కొలతలు, స్థలాల కొలతల వివరాలను వెల్లడిస్తు, ఆయా ఇళ్ల యజమానులకు 9(2) నోటీస్ లు అందచేశారు. ఈ సమావేశమునకు హాజరైన ఇంచార్జి ఈ.ఓ.పి ఆర్డీ వీరన్న, తహసీల్దారు లక్ష్మీ లావణ్య ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కార్యదర్శి కామేశ్వరి మాట్లాడుతూ, ధ్రువీకరణ పాత్రల్లో పేర్కొన్న ప్రకారం ఇళ్ల కొలతలు, స్థలాల కొలతలు తేడా ఉన్నట్లు గుర్తిస్తే వాటిని పిర్యాదుగా స్వీకరించి పరిష్కరిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమం లో వి.ఆర్.ఓ.ప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

